

## ప్రజాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పల్లెల్లో పండుగ వాతావరణం

సి.ఆర్.ఆర్. నిధులు రూ.22.10 కోట్లతో పలు రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు

పి.ఎ.సి.ఎస్ భవనం ప్రారంభోత్సవం

సుడిగాలి పర్యటన చేసిన భట్టి

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 09, నవంబర్ 2024 16 పేజీలు




# అందరూ.. దొంగలే

## డబ్బులిస్తే (సై).. లేదంటే (దులు)పేస్తున్నారు...

వచ్చిన సొమ్ములో వాటాలు పంచుకుంటున్నారు..

అందినంత దండుకో....

జేబులు నింపుకో

అవినీతి మత్తులో రవాణా శాఖ

అక్రమంగా వసూలు చేసి పెద్దసార్‌కి ఇస్తున్న డ్రైవర్లు

వాటాలు..పంచి ఇస్తున్న పెద్దబాస్...

కొత్తగూడెం, ప్రభాతవార్త: "సార్ చెప్తే చాలు... ఆ ముగ్గురు శిరసా వహిస్తారు.. కొన్ని సార్లు బాస్ చెప్పకపోయినా కానీ సార్ వద్ద మంచి మార్కులు కొట్టేయడానికి... నమ్మిన బంటులు అనిపించుకోవడానికి వారు తాపత్రేయ పడుతున్నారు... సార్ చేతికింద ఉండే ఆ ముగ్గురే ఈ తంతంగం మొత్తం జరిపిస్తున్నారు. లారీలో రేటు చొప్పున వసూలు చేయాలన్నా, ఎలాంటి అనుమతులు కావాలన్నా, అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నా ఈ ముగ్గురిలో ఒకరికి చెప్పినా సరే... అన్ని అనుకున్న సమయానికి జరిగిపోతుంటాయని పలువురు చర్చించుకుంటున్నారు. వీరిలో ప్రధాన పాత్రధారుడైన డ్రైవర్ రేటు ఫిక్స్ చేసి ఆ డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేయడం, వచ్చిన మొత్తాన్ని పెద్ద సార్‌కు ఇవ్వడం, ఆ తర్వాత సార్ వీరికి వాటాలుగా పంచి ఇవ్వడం షరా మామూలే అవుతోంది. ఏకంగా రవాణాశాఖ కార్యాలయం వెనుక ఉన్న ఓ రూమ్‌లో అనధికారికంగా వీరు అడ్డాను ఏర్పాటు చేసుకొని ఏదైనా పని జరగాలంటే ఆ కార్యాలయానికి వెళ్తే చాలు రేట్ ఫిక్స్ చేసి ఆ డబ్బులు ఇచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిచేస్తుంటారు. ఇదంతా తెలిసినా కానీ ఉన్నతాధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

2 లో..



## ప్రజా అవసరాలు తెలుసుకోవడానికే..

# సమగ్ర సర్వే



రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం

ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురంలో కుటుంబ సమగ్ర సర్వేను ప్రారంభించిన మంత్రి

ఖమ్మం రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేకి కుటుంబ సమగ్ర సర్వే చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే ప్రక్రియను ప్రారంభించారు. గ్రామంలోని షేక్ ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే ప్రారంభించారు. సర్వేలో సూచించిన ప్రశ్నలు అడిగి నమోదు చేయించారు. మరింత అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రచనకు సర్వే అని ఎటువంటి అపోహలు లేకుండా సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి కుటుంబం, వార్డు,గ్రామం,నియోజకవర్గ జిల్లా

2వ పేజీలో...

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

ఇద్దరు మావోయిస్టులు మృతి







8వ పేజీలో...

## పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సీపీఐ

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

16వ పేజీలో...



16వ పేజీలో...

## మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

# అందరూ దొంగలే...

(మొదటి పేజీ తరువాయి..)

రవాణా శాఖ ఇప్పుడు మొత్తం అవినీతి మత్తులో జోగుతోంది. అందినంత దండుకో,జేబులు నింపుకో అన్నచందంగా తయారయ్యింది. లైసెన్స్ ల నుంచి మొదలుకుని వాహనాల ఫిట్నెస్, రెన్యూవల్, రిజిస్ట్రేషన్ లు ఓవర్ లోడ్ ల పేరుతో అవినీతి సొమ్మును దండుకుంటున్నారు.రవాణా శాఖ లో ప్రభుత్వం అందరి ఉద్యోగుల మాదిరిగానే నెలసరి జీతం పొందుతున్నారు.అలాగే వాహనదారులు కూడా అవినీతి తిమింగాలనికి నెలసరి మామూళ్లు ఇవ్వాల్సిందే.రోడ్లపై తిరిగే వాహనాలకు ఓవర్ లోడ్ పేరుతో తనిఖీలు చేసి వాళ్లకు ఆమ్యామ్యాల లోడ్ వేస్తేనే వాహనం ముందుకెళ్తోంది.చట్టాన్ని అతిక్రమించిన వాహనాల యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మామూళ్ల మత్తులో జోగుతుండటంతో ఆశాఖ ఆబాసు పాలింది...

### – మొత్తం వసూలు చేసేది డ్రైవర్లు, ప్రైవేట్ వర్కర్లు...

ఓవర్లోడ్తో వెళ్లే వాహనాలకు సార్ డ్రైవర్లే దగ్గరుండి మరి రేటు ఫిక్స్ చేసి పర్మిషన్ ఇవ్వడం వల్ల వాహనదారులు, ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అసలు రవాణా శాఖలో ఏ పని జరగాలన్నా, పెద్ద సార్ సంతకం చేయాలన్నా ఆ ముగ్గురిని సంప్రదిస్తే చాలు పని క్షణాల్లో అయిపోతుందని అందరికీ తెలిసిందే. అయితే ఎక్కడైనా వాహనాలు వారికి పట్టుబడితే వెంటనే రామవరంలోని రవాణాశాఖకు సంబంధించిన గ్రౌండ్కు పంపించి అక్కడ మొత్తం సెటిల్మెంట్ చేసుకొని ఆ ముగ్గురు డ్రైవర్లతో పాటు తన చేతికింద తనకు డబ్బులు వసూలు చేసి ఇవ్వడానికి పెట్టుకున్న ప్రైవేట్ వర్కర్లు ఇదంతా నడిపిస్తున్నారు. జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పడటంతో రవాణాశాఖ సిబ్బందికి చేతినిండా ఆదాయం వస్తుందనే చెప్పక తప్పడం లేదు. జిల్లా రవాణాధికారి కార్యాలయం స్థానికంగానే ఉండటంతో ఎవరు ఎలాంటి వాహనాన్ని కొనుగోలు చేసినా అందుకు సంబంధిన పత్రాల కోసం రవాణాశాఖ కార్యాలయం గడప తొక్కాల్సిందే. ఆ సమయంలో ప్రైవేట్ ఏజెంట్లు, సవరు అధికారి చేతికింద ఉన్న హోంగార్డులు వాహనదారుల వద్ద నుంచి భారీగానే వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించడానికి కూడా ఎవరూ సాహసించడం లేదు. జిల్లా కేంద్రం మీదుగా రోజుకు వందల సంఖ్యలో లారీలు తిరుగుతున్నాయి. లారీలు ఓవర్లోడ్తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అదికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు జరిమానాలు విధించాలి. లారీ యజమానుల నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. రవాణాశాఖలో పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతున్నప్పటికీ ఏసీబీ, మీడియా ప్రచారం లేకపోలేదు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బినామీల పేరిత ఆస్తులు కూడబెట్టుకుంటూ ప్రతీ ఏడాది మార్చిలో ప్రభుత్వానికి తప్పుడు ఆదాయ లెక్కలు చూపుతున్నారనే విమర్శలు కూడా వినవస్తున్నాయి.

### – అందరికీ వాటాలు పంచి ఇస్తున్న పెద్దసార్...

తన అనుచరులు, తాను ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ సిబ్బంది వసూలు చేసి ఇచ్చే సొమ్మును స్వయానా పెద్ద సార్ దగ్గరుండి మరీ వాటాలు పంచి ఇవ్వడం మరీ విడ్డూరంగా ఉందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కొత్తగూడెం రవాణా శాఖపై ప్రభుత్వం నియంత్రణ కోల్పోయిందా... రవాణా సేవలను ప్రైవేట్ బ్రోకర్లకు లీజుకు ఇచ్చిందా.. ఆన్లైన్ సేవలను నిలిపివేసి అడ్డదారిలో అక్రమాలకు అనుమతులిచ్చిందా.? ఈ ప్రశ్నలు ఇప్పుడు కొత్తగూడెం ఆర్టీఏ కార్యాలయానికి వెళ్లిన వారిని వేదిస్తున్నాయి. సదరు కార్యాలయంలో సర్కార్ నిబంధనలకు ఎప్పుడో పాతరవేశారని, కొత్తగా ఆ శాఖలో కాఖోపశాఖలుగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ సైన్యమంతా కలిసి సామంతరాజ్యాన్ని తలపిస్తోందని చెప్తున్నారు. ఇటీవల కార్యాలయంలో జరిగిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు, మంజూరు చేసిన డ్రైవింగ్ లైసెన్సులు, ఓవర్లోడ్ లారీలపై నమోదైన కేసులు పరిశీలిస్తే అసలు భాగోతం అంతా బయటపడుతుందని పలువురు చెప్తున్నారు.

### – అక్రమ వసూళ్లకు అడ్డాగా రవాణా కార్యాలయం...

రవాణాశాఖ కార్యాలయంలో నానాటికీ పెరిగిపోతున్న ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం అధికారులకు కాసులు తెచ్చి పెడుతుందని పలువురు చెప్పుకుంటున్నారు. అక్రమ వసూళ్లకు అడ్డాగా రవాణాశాఖ కార్యాలయం ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. సర్కార్ ఖజానాకు పోవాల్సిన జరిమానాలను కూడా అసలు అనధికారికంగా ఎలాంటి రిసీప్టులు ఇవ్వకుండానే వారు వసూలు చేసుకొని జేబులు నింపుకుంటున్నారని పలువురు చెప్తున్నారు. నెలనెలా గ్రానైట్ లారీలు, ట్రాక్టర్ల నుంచి మామూళ్లు వసూలు చేసే వ్యక్తులు కూడా రవాణాశాఖకు చెందిన వారు కాకపోవడం సదరు అధికారుల ముందుచూపునకు అద్దం పడుతోంది. వాహనాల ఫిటిరీస్ మాట ఎలా ఉన్నా ప్రజల ప్రాణాల మీదకు తెచ్చే భారీ వాహనాలు బహిరంగమే అయినా ఓవర్లోడ్లపై ఇప్పటి ఆ స్థాయిలో కేసులు లేకపోవడం మామూళ్ల భాగోతాన్ని జట్టబయలు చేస్తోంది. మరోవైపు పాఠశాలలు, కళాశాలల బస్సుల విషయంలోనూ సదరు అధికారులు మామూళ్ల పాటే పాడుతుండటంతో సంబంధిత విద్యాసంస్థలు కొన్ని పాతకాలపు బస్సులతో యదేచ్ఛగా విద్యార్థులతో తిరుగుతున్నాయి. ఓవైపు ప్రాణాలు తీసే ఇసుక ఓవర్లోడ్ లాబేలు, మరోవైపు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే పలు విద్యాసంస్థల బస్సులు సంబంధిత శాఖ సదరు యజమానుల చీకటి బంధాలను చెప్పకనే చెప్తున్నాయి.

### – డబ్బులిస్తే (సై)..లేదంటే (దులు) పేస్తున్నారు...

ఓవర్లోడ్తో వెళ్లే లారీకో రేటు చొప్పున రవాణాధికారులు వసూలు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదంతా ఏకచక్రాదిపత్యంగా 'సై' అంటూ... వారి నుంచి 'దులు'పేస్తున్నాడని పలువురు చెప్తున్నారు. ప్రైవేట్ ఏజెంట్లతో నిత్యం మూటగట్టుకునే పాపపు సొమ్ము చాలదన్నట్లుగా ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడంలో కూడా నూతన అధ్యాయాన్ని లిఖిస్తున్నారనే చెప్పాలి. కంచే చేనును మేసినట్లుగా ఉంది ప్రస్తుతం అధికారుల తీరు. ఎందుకంటే నిష్పక్షపాతంగా అధికారులు తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలి. జరిమానాలు విధించాలి. కానీ అధికారులు మాత్రం దేతిరాతలతో ఒక రేటు ఫిక్స్ చేసి తమ వేబుల్లోకి ఇంకొంత సొమ్మును వేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందులోకూడా లారీకో రేటు ఫిక్స్ చేసి మరీ వసూలు చేసుకుంటున్నట్లు తెలుపుతున్నారు. ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా నాటి నుంచి అయిన రిజిస్ట్రేషన్లు, మంజూరు చేసిన డ్రైవింగ్ లైసెన్సులతో ఉన్నతస్థాయి విచారణ జరిగితే అసలు గుట్టురట్టు కానుంది. ప్రైవేట్ ఏజెంట్ల ద్వారానే పనులు చేయించుకోవాల్సిన అగత్యం జిల్లా వాసులకు తప్పడం. లేదు. ఆన్లైన్ సేవలు అందుబాటులో లేవనే నెపంలో సాంకేతిక కారణాలు చూపి పాత విధానాన్నే అవలంభిస్తుండటం ద్వారా ఫైళ్లతో పాటు పచ్చనోట్లు పద్ధతి ఇంరా ఇక్కడ కొనసాగుతూనే ఉంది. ప్రైవేట్ వాహనాల రిజిస్ట్రేషన్ల మాట ఎలా ఉన్నా వ్యవసాయ ట్రాక్టర్లకు కూడా ముక్కుపిండి మామూళ్లు దండుకోవడం సంబంధిత అధికారులకే చెల్లింది.

### – ఏసీబీ అధికారులు జర... చూడండి...

ప్రభుత్వ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వారిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కస్టడీలో తీసుకునే అవినీతి నిరోధక శాఖ అధికారులు రవాణాశాఖపై కూడా దృష్టి సారించాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

అందరికీ తెలిసే ఇదంతా జరుగుతున్నా కానీ ఎవరూ నోరు మెదపడం లేదంటూ చెప్తున్నారు., లారీ కో రేటు ఫిక్స చేసి వసూలు చేసుకొని తమ జేబులు నింపుకుంటున్న రవాణాధికారి, అతని అనుచరులు రోజూ ఇదే పనిలో పెట్టుకొని అక్రమార్జనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారు.,

ఏసీబీ అధికారులు జర ఒక్క సారైనా ఈ శాఖవైపు తొంగి చూడండి ప్లీజ్.. ఖచ్చితంగా అవినీతి తిమింగలాలు చిక్కుతాయని ప్రజలు చెప్తున్నారు.

---

# ప్రజాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**చింతకాని, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు సుమారు 22 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముందుగా నాగిలిగొండ గ్రామంలో నాగిలిగొండ నుండి కొండవనమాల వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగిలిగొండ నుండి గొల్లెనపాడు వరకు 7 కోట్ల 10 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేసారు. అలాగే జగన్నాధపురంలో వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రేపల్లేవాడ వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాధపురం వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, పందిళ్లపల్లిలో పందిళ్లపల్లి నుండి మత్కే పల్లి వరకు 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ



పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, చాలా రోజుల తర్వాత పేద విద్యార్థుల గురించి ఆలోచించి కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు... చిన్నారి లాత్రికకు అన్నప్రాసన చేసిన డిప్యూటీ సీఎం భట్టి..మండలం లో జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో కామేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్ పద్మ దంపతుల కుమార్తె లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉపేందర్ పద్మ దంపతులు కలిసి తన కుమార్తెకు అన్నప్రాసన చేయాలని అభ్యర్థించగా వారి కోరికను మన్నించి చిన్నారి లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అన్నప్రాసన పొందిన చిన్నారి లాత్విక అదృష్టవంతురాలని ఆలయ పండితులు పేర్కొనగా, తమ జీవితంలో ఈ రోజు మర్చిపోలేనిదని ఆ చిన్నారి తల్లిదండ్రులు వాపోయారు. దీనికి ముందు స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికి స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ.ఎల్.రాజేందర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోడెం వీరయ్య మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య , తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ,ఎంపీడీవో రేబల్లి రామయ్య ,ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి ఖమ్మం ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్ గౌడ్ ,కూరపాటి కిషోర్,నాయకులు కొప్పుల గోవిందరావు ,ఇనుకుల్లా సూరారెడ్డి , కన్నెబోయిన గోపి ,బందెల నాగర్జున , తోటకురి హరీష్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్ డబ్ల్యూ.ఎస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజా అవసరాలు తెలుసుకోవడానికి కుటుంబ సమగ్ర సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

సమగ్ర సర్వే చేపట్టితే ఏ వర్గానికి ఏం కావాలో తెలుస్తుందని ప్రభుత్వానికి ఆ దిశగా చర్యలకు అవకాశం కలుగుతుందని అన్నారు. సమగ్ర సర్వే మొక్కుబడిగా కాక క్షుణ్ణంగా చేయాలనే తలంపుతో ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. 75 కాలంతో కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని దీనివల్ల కులం, మతం అన్నదాని కంటే సమాజంలో ప్రతి కుటుంబం/పౌరునికి ఏ అవసరాలు ఉంటాయో ఏ ప్రాంతానికీ, ఏ ఊరికి ఏం అవసరాలు ఉన్నాయో పూర్తిగా తెలుస్తుందని తద్వారా పరిష్కారానికి మార్గం చూడొచ్చని మంత్రి అన్నారు.జిల్లాలో 5,36,335 కుటుంబాలను గుర్తించినట్లు, ఇండ్ల జాబితా పూర్తితో వీటి సంఖ్య పెరగవచ్చని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్గా చేపట్టినట్లు మొత్తం 3654 ఎన్యుమరేషన్ బ్లాకులుగా చేసి 3810 మంది ఎన్యుమరేటర్లు, ప్రతి 10 15 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున 317 మంది సూపర్వైజర్లు ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారిని ఇంచార్జిగా ప్రతి మండలానికి జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు మంత్రి అన్నారు.ఏ రోజు కారోజు చేపట్టిన సర్వేని కంప్యూటర్లో ఫీడింగ్కు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

బడుగు, బలహీన, దళిత, గిరిజన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి అన్నారు. దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపాలని అధికారులు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయమే కాక బాధ్యతగా నిర్వర్తించాలని ఏ చిన్న పొరపాటు తప్పిదం జరగకుండా పూర్తి పారదర్శకంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు మంత్రి సర్వే కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, నియోజకవర్గ అధికారి/అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ కుమార్, ఎంఇఓ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి మందిరంలో శివాభిషకం

### ఆలయాల్లో ఆకాశ దీపోత్సవాలు

*వైరా, నవంబర్08,(ప్రభాతవార్త):*

వైరా మండల కేంద్రంలో శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం పూర్వ పాత శివాలయం శ్రీబ్రహ్మ సూత్రాత్మక భవాని శంకరస్వామి సమేత శ్రీషిరిడి సాయి మందిరం నందు అభిషేకాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మందిరంలో ఆలయ అర్చకులు ఆశిష్‌పాండే శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు మహా రుద్రాభిషేకాలు బిల్వార్చనలు పంచామృతాలతో స్వామి వారికి ప్రతిరోజు ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తునానరు. ప్రతి రోజు పూర్వ శివాలయం శ్రీహరిహర సుత అయ్యప్ప క్షేత్రం శ్రీఓదండ రామాలయం దేవాలయాల్లో ఆకాశ దీపోత్స వం ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు ఆయాలను సందర్శించి దీపాలను వెలిగించారు. అర్చకులు మాట్లాడుతూ 9వ తారీఖు శనివారం 365 ఒత్తులతో దీపాలు వెలిగిస్తే కోటి జన్మల పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం





నవంబర్9వ తేదీన శనివారం నాడు కోటి సోమవారం వచ్చింది. కోఇ సోమవారం నాడు భక్తులు ఇంట్లో పూజ చేసుకుంటే కోటి సోమవారాల పాటూ పరమశివుడిని పూజించినంత పుణ్యం లభిస్తుందని అయితే ఈ పవిత్రమైన కోటి సోమవారం అంటే సోమవారం రోజున రాదని కార్తీకమాసంలో ఏ రోజైతే శ్రవణా నక్షత్రం ఉంటుందో ఆ రోజే కోటి సోమవారం పరిగణిస్తారని తెలిపారు. కావున భక్తులందరూ శనివారం రోజున శివుడికి నీటితో అభిషేకం చేస్తే రాజయోగం పడుతుందని కోటి జన్మల పుణ్యం లభిస్తుందని తెలిపారు. కావున మహిళలందరూ తప్పనిసరిగా శనివారం రోజు తెల్లవారుజామున లేచి మంచి దుస్తులతో ఒత్తులు వెలిగించుకోవాలని తెలిపారు. షిరిడి సాయి మందిరంలో కార్తీకమాస ప్రతి సోమవారం సాయంత్రం 6గంటలకు ప్రదోషకాల జ్యోతిర్లింగార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అర్చకులు ఆశిష్ పాండే తెలిపారు. అభిషేక కార్యక్రమాల్లో మందిర కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు, వెంకటేశ్వరరావు, పోలా వేణు, మిట్టపల్లి నాగేంద్రబాబు తదితరులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు.

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కామేపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండల కేంద్రంలోని రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి భవన్ (మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం)లో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినోత్స వ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ పదవి చేపట్టిన తర్వాత రాష్ట్రమంతటా సభలు, సమావేశాలు నిర్వహించి 10సంవత్సరాల టీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు ఇబ్బందులను, అరాచకాలు, భూకబ్జాలు గురించి వివరిస్తూ పాదయాత్ర చేసి రాష్ట్రంలో నిరంకుశ టీఆర్ఎస్ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, వచ్చిన వెంటనే అనేక ఇబ్బందులు పడి ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ



పథకాలు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కులగణన సమగ్ర సర్వే చేసి ప్రతి ఇంటికి అభివృద్ది ఫలాలు అందే విధంగా కృషి చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవుళ్ళ రామకృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోల్లు సైదులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, నాయకులు, మాజీ ఎంపిటిసి దొడ్డిగొర్ల సుందరం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, భూక్యా సీతారాములు, ముక్తి సాంబశివరావు, హట్కర్ శంకర్, నల్లమోతు వెంకటనర్స య్య, పాపియా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, పోట్ల శ్రీకాంత్, సొసైటీ డైరెక్టర్ దేవుండ్ల యాదగిరి, గొగ్గెల బుచ్చిరాములు, కమటం వెంకటేశ్వర్లు, రాందాస్, గాడిపల్లి రవి, బాబు నాయక్, పండగకోటి, పగిడిపల్లి కాటయ్య, లక్ష్మణ్ నాయక్, పాస్టర్ డి.ప్రభుదాస్, కాళంగి చలమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ, కృష్ణా నాయక్, మాలోతు ప్రేమ్‌కుమార్, రాజేష్, బానోత్ ఉపేందర్, బత్తుల ఉపేందర్, దేవుళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాల సహకార పరపతి సంఘంలో మొదలైన విచారణ

### - సీఈఓ భవితవ్యం తేలేనా..?

*కల్లూరు, నవంబర్ 08, (ప్రభాతవార్త*

కల్లూరు విశాల సహకార పరపతి సంఘం సీఈఓ బీరవెల్లి శ్రీనివాసరావుపై వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్లు డిస్టిక్ కోపరేటివ్ అధికారిని వివరణ కోరడంతో డిస్టిక్ కోపరేటివ్ అధికారి ఆదేశాల ప్రకారం బీరవెల్లి శ్రీనివాసరావుపై విచారణ చేపట్టిన కల్లూరు క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. ఉషారాణి గత కొన్ని రోజులుగా పత్రికలలో కల్లూరు విశాల సహకార పరపతి సంఘంపై అనేక కథనాలు వస్తుండటంతో సంఘంలో అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయా, అవినీతి నెలకొందా, డైలీ వేజ్ వర్కర్స్‌కి కమీషన్ దక్కకపోవడం అక్రమమా, సీఈఓ పదవి సక్రమమేనా అనే విషయాలు విచారణలో తెలుస్తాయా లేదా అనే సందేహాలు, చర్చలు ఎక్కడ చూసినా వినిపిస్తున్నాయి. విశాల సహకార పరపతి సంఘంలో డైలీ వేజ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా 2019-2024 వరకు పనిచేసిన తోట ప్రవీణ్ 2018 నుండి 2023



వరకు పనిచేసిన నల్లగట్ల రాజేష్‌లు విశాల సహకార పరపతి సంఘ సీఈఓగా 2021లో ఎన్నికైన బీరవెల్లి శ్రీనివాసరావు ఆ పదవికి అర్హుడు కాదని అతను సబ్ స్టాఫ్‌గా జాయిన్ అయినా కాని స్టాఫ్ అసిస్టెంట్‌గా జాయిన్ అయ్యానని మొదటి విచారణలో తప్పుడు స్టేట్‌మెంట్లు ఇస్తూ సీఈఓ పదవిలో ఉంటూ వచ్చిన 10 శాతం ప్యాడి కమీషన్ సుమారు రూ. 12,36,000లు తమకు కూడా పంచమని అడిగినందుకు తమని మానసికంగా హింసిస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ మానసిక క్షోభలకు గురిచేసి తామంతట తాముగానే ఉద్యోగం వదిలి వెళ్ళేలా చేసిన వ్యక్తి సొసైటీని కూడా తన గుప్పెట్లో పెట్టుకుని ఇప్పుడు రెండోసారి విచారణలో 2006లో సబ్ స్టాఫ్‌గా చేరి 2009లో స్టాఫ్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందానని మీడియా సాక్షిగా చెప్పడమే అతని వైఖరిని తెలుపుతుందని ఆర్టిఐ యాక్ట్ ప్రకారం బీరవెల్లి శ్రీనివాసరావు 2006 నుండి 2021 వరకు సబ్‌స్టాఫ్ గానే ఉన్నాడన్న విషయం ఆధారాలతో సహా తాము సంపాదించామని ప్రతి విచారణలో తప్పుడు స్టేట్‌మెంట్లు ఇస్తూ సీఈఓ పదవిలో ఉండటం అక్రమమని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ వారికి ఫిర్యాదు చేశామని, అలానే ఖమ్మం కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడంతో రెండవసారి విచారణ జరుగుతుంటే ఇప్పుడు కూడా తప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తూ సర్వీస్ రికార్డును టాంపరింగ్ చేసి పక్కదోవ పట్టిస్తున్న శ్రీనివాసరావుపై చర్యలు తీసుకొని ప్యాడి కమీషన్‌లో తమకు రావాల్సిన పైకాన్ని ఇప్పించి మరలా ఉద్యోగంలోకి తీసుకోవాలని తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్‌లు కోరారు. విశాల సహకార పరపతి సంఘ డైరెక్టర్ నరసింహారావు కూడా డైలీ వేజ్ వర్కర్లకి కమీషన్ ఇవ్వలేదని సొసైటీలో అవినీతి నెలకొందని, సీఈఓకి వ్యతిరేకంగా గళం వినిపించారు. పాత సీఈఓ చారి మాట్లాడుతూ తన సర్వీసులోనే ఇప్పటి సీఈఓ శ్రీనివాసరావు సబ్‌స్టాఫ్‌గా జాయిన్ అయ్యాడని, తాను రిటైర్ 2021లో ఐనప్పుడు కూడా శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గానే ఉన్నాడని, తరువాత కాలంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసి సంఘాన్ని, పాలకవర్గాన్ని, అధికారులకు ఇచ్చిన తప్పుడు సమాచారంతో సీఈఓగా పదవి పొంది ప్యాడీ కమీషన్‌లో డైలీ వేజర్స్‌కు కమీషన్ ఇవ్వకుండా బ్యాంక్ నుండి ప్యాడి కమీషన్‌ని డ్రా చేసుకొని ట్యాంపరింగ్ చేసిన తప్పుడు ఓచర్లను ఆడిట్‌లో బ్యాంకులకు సమర్పిస్తూ ప్యాడి కమీష్ గోల్ మాల్ చేశాడని ఆరోపించారు. డిస్టిక్ కోపరేటివ్ అధికారి ఆదేశాల ప్రకారం.. విశాల సహకార పరపతి సంఘం కల్లూరు బ్రాంచ్‌లో సీఈఓ బీరవెల్లి శ్రీనివాసరావుపై వచ్చిన అభియోగాలపై విచారణ చేపట్టానని అధికారి ఉషారాణి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ముదిగొండ మండలం నవంబర్ 8*

మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, రేవంత్ రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు..కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థినీ, విద్యార్థులందరికీ కేకు, చాక్లెట్లు పంపిణీ చేశారు.. అనంతరం కస్తూర్బా విద్యార్థినులు మరియు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇరు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులందరికీ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థినులు డైట్ అండ్ కాస్మొటిక్ చార్జీలు పెంచడంతో థాంక్యూ సీఎం సార్.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, రేవంత్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### వంగవీడులో ..చిరుత పులి

### రైతు గుర్తించి సెల్ఫోన్లో వీడియో చిత్రీకరణ

### సోషల్ మీడియాలోవైరల్‌గా దృశ్యం

*మధిరమండలం నవంబర్ 8*

మధిర మండలం వంగవీడు గ్రామ శివారులో చిరుత పులి సంచరించినట్లు వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. శుక్రవారం సాయంత్రం వంగవీడు గ్రామానికి చెంది న ఓబుల సాయి కృష్ణారెడ్డి అనే రైతు పొలంలో నుండి గడ్డిమోపు తీసుకొస్తున్న క్రమంలో చిరుత పులి లాగా ఉన్న ఓ జంతువు కదలికలు గుర్తించడంతో తన వద్దనున్న సెల్ఫోన్లో అది పరిగెత్తుతున్న దృశ్యాలని బంధించినట్లు తెలిపాడు. కాగా ఈ సంఘటనపై అటవీశాఖ యంత్రాంగం స్పందిస్తూ చిరుతపులులు సంచరించే పరిస్థితులు అటవీ ప్రాంతంలో లేవని, హైనా లాంటి జంతువు ఏదైనా సంచరించి ఉండే అవకాశం ఉండొచ్చునని, దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తామని వెల్లడించడం గమనార్హం. ఇది ఇలా ఉండగా, గ్రామంలో ఈ ఈ విషయం తెలిసినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి తెలిపారు.

### కాంగ్రెస్‌లోకి విలీనమైన పందిలపల్లి బీఆర్ఎస్ పార్టీ ..



*చింతకాని, ప్రభాతవార్త నవంబర్ 8*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పంది లపల్లి టీఆర్ఎస్ కాంగ్రెస్ లోకి విలీనమైనట్లు కనిపిస్తుంది...మండలంలోని శుక్రవారం పంధిలపల్లి శివాలయం రోడ్డుకు శంకుస్థాపన చేయటానికి వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమక్షంలో పందిల పల్లి టీఆర్ఎస్ నేత అలవాల జనార్దన్ ఆధ్వర్యంలో భారీ గా టీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు పార్టీలోకి వచ్చిన వారిని సాదరంగా మూడు రంగుల కండువా కప్పి భట్టి వారిని ఆహ్వానించారు పార్టీలోకి వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు




# వైద్య సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే**

**డా.తెల్లం వెంకట్రావు**

**-ఐటిడిఏ పీవోతో ఏరియా**

**ఆసుపత్రి సందర్శన**

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాలనుండి నిరుపేదలైన గిరిజన కుటుంబాలు వైద్యం చేయించుకోవడానికి ఏరియా హాస్పిటల్ కి వస్తూ ఉంటారని సంబంధిత మెడికల్ సిబ్బంది రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి సరైన వైద్య సేవలు అందించాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వైద్యం చేయించుకోవడానికి తప్పనిసరిగా ఆదివాసి గిరిజన కుటుంబాలు వస్తూ ఉంటారని వారికి సరైన వైద్య సేవలు అందించి సరిపడా మందులు ఇచ్చి పంపించాలని అన్నారు. ఆస్పత్రి పరిసరాలు మరియు



వార్డులలో పరిశుభ్రతను పాటించాలని, డాక్టర్లు సమయపాలన పాటించి రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని, సిబ్బంది కూడా రోగులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం ఏఆర్టీ సెంటర్, పిల్లల సంరక్షణ కేంద్రం, ల్యాబ్, లేబర్ రూమ్స్, మార్చురీ గది, ఆయుర్వేద వైద్యశాల సందర్శించి రోగుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. ముదిగొండ రామకృష్ణ, ఆర్ఎంవో డా. సంతోష్, డా. విజయరావు, డా. శ్రీనిధి, డా. ప్రమీలరాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ అండర్ 15 క్రికెట్ టీం వైస్ కెప్టెన్ గా భద్రాద్రి వాసి

**-అభినందించిన టీడీపీ నేత అజీమ్**

*భద్రాచలం అర్బన్, (ప్రభాతవార్త) :*



అనన్య చిన్నతనంలోనే క్రీడల్లో రాణించడం గర్వకారణమని, ఉమెన్స్ అండర్ 15 వైస్ కెప్టెన్ గా ఎన్నికైన అనన్య భద్రాద్రి కి వన్నె తెస్తుంది భద్రాచలం తెలుగుదేశం నాయకులు ఎస్.కె అజీమ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ హెచ్సీఏ ఉమెన్స్ అండర్ 15 క్రికెట్ టీం కి వైస్ కెప్టెన్ గా ఎంపికైన అనన్య సాయి అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీం పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎంతో మంది క్రీడాకారులు నైపుణ్యం ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక రాణించలేకపోతున్నారని అన్నారు. అనన్య సాయి అతి చిన్న వయసులోనే క్రికెట్ మీద ఉన్న మక్కువతో ఎంతో కృషితో క్రీడల్లో రాణిస్తూ హైదరాబాద్ అండర్ 15కు ఎంపిక కావటం ఈ ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. చిన్నారులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తున్న భద్రాచలం క్రికెట్ అకాడమీ నిర్వాహకులు లలిత్, తేజలను అభినందించారు. చిన్నారి అనన్య సాయికి మరింత సహాయసాకారాలు ఇస్తే భద్రాచలం ఏజెన్సీ పేరుని దేశవ్యాప్తంగా వినిపించేలా చేస్తుందని అభిప్రాయపడ్డారు. చిన్నారి అనన్య సాయికి కావాల్సిన ఆర్థిక తోడ్పాటు పట్టణంలోని సహృదయాలతో సహకారాలు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా అజీమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనన్య సాయి తల్లిదండ్రులతో పాటు లలిత లల్లు ,తేజ అకాడమీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## భద్రాచలం డివిజన్ ఏఎస్పీ కమిటీ రద్దు

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



భద్రాచలం డివిజన్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ కమిటీని రద్దు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు తెలిపారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు భద్రాచలం డివిజన్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో భద్రాచలం డివిజన్కు కొత్త కమిటీని నియమిస్తామని, పాత కమిటీ పేరుతో ఎటువంటి ప్రకటనలు ఇచ్చినా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఈసాల సురేష్, సనప విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల సబ్స్టేషన్ నందు మరమ్మత్తులు నిర్వహిస్తున్న దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్ణశాల సబ్స్టేషన్‌లో మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**-నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండలంలోని పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధిని కార్యకర్తలందరూ ప్రతీ గడపకు తీసుకుని వెళ్ళేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మట్టా శివాజీ, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, గద్దం బాలాజీ, కెల్లా శేఖర్, శ్రీధర్, లంకా ప్రసాద్, కోడి చంటి, తెల్లం హరికృష్ణ, కొమ్ము రంజిత్ కుమార్, కణితి సమ్మయ్య, తోట రమేష్, పెద్దిరాజు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో**

లక్ష్మీనగరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వెళ్ళేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నటరాజస్వామి, శిరపు అప్పలరెడ్డి, జిల్లా మీడియా కమ్యూనికేషన్ కన్వీనర్ కనుబుద్ది దేవా, తెల్లం హరికృష్ణ, గుమ్మడి శ్రీను, కాగితాల శివ, మాలోత్ శంకర్, తిరుపతిరావు, గంటా రోజు, సోంపాక రాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో**

భద్రాచలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బూరం నాగజ్యోతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచలం క్షేత్రం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్సా శివరామకృష్ణ, పూజారి సూర్యచంద్రరావు, బూరం మునేశ్వరరావు, ఆకారపు శ్రీనివాసాచారి, సుంకరి కృష్ణార్జునరావు, కనుకు గోపాలకృష్ణ, అంజిబాబు, కనుకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం ఏవోకు గాయాలు

**-గాయాలపాలైన క్షతగాత్రులను**

**ఎమ్మెల్యే వాహనంలో తరలింపు**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



దుమ్ముగూడెం ఏవోగా పనిచేస్తున్న నవీన్‌కుమార్‌కు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. దుమ్ముగూడెంలోని విధులు నిర్వహణ అనంతరం లక్ష్మీనగరం నుంచి భద్రాచలం వైపు ఆటోలో వెళ్తుంటగా ఎటపాక గ్రామసమీపంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న దుమ్ముగూడెం ఏవో నవీన్‌కుమార్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. ఆయనతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. ఆ సమయంలో చర్లలోని కార్యక్రమాన్ని ముగించుకుని భద్రాచలం తిరిగి వస్తున్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రమాద సంఘటన వద్ద ఆగి దుమ్ముగూడెం ఏవోను తన వాహనంలో ఎక్కించుకుని ఆసుపత్రికి తరలించారు. అలాగే క్షతగాత్రులను 108 ద్వారా భద్రాచలం చికిత్స నిమిత్తం తరలించారు.

## చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నేతకు పొదెం పరామర్శ

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల మాజీ యూత్ అధ్యక్షుడు తోటమళ్ళ సంగీతరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఖమ్మంలోని ఆసుపత్రిలో సంగీతరావును పరామర్శించారు. ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న సంగీతరావుకు ఆయన ధైర్యం చెప్పారు.

# మునగ సాగు రైతుల పాలిట ఒక వరం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: మునగసాగు పై అధికారులకు, రైతులకు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇల్లందు, టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మరియు లక్ష్మి దేవి పల్లి ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంఏవోలు, ఏ ఈ ఓ లు, టి ఏ లు, ఈసీలు, ఎఫ్ఏ లు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మునగ సాగు రైతులకు ఒక వరం అని అన్నారు. మనం మన పొలంలో పని చేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ రూపంలో మరియు మెటీరియల్ రూపంలో మనకే డబ్బులు వచ్చే అద్భుతమైన అవకాశం మునగ సాగు ద్వారా ఉందని ఆయన తెలిపారు. ఒక ఎకరానికి 1000 మొక్కలు నాటితే ప్రతి మొక్కకు కనీసం 150 కాయలు కాసినచో 1000 మొక్కలకు 1,50,000 కాయలు వస్తాయి. ఇట్టి కాయలను రూపాయికి రెండు చొప్పున ( కేజీ ..5 ) అమ్మినా 75 వేల రూపాయలు ఆదాయం వస్తుందని, అంతేకాకుండా ఎండబెట్టిన ఆకుల పొడి ద్వారా



మరియు ఎండిన గింజల ద్వారా వచ్చు నూనె వలన అధిక ఆదాయం రైతుల కు లభిస్తుందన్నారు. అధికారులు రైతులకు మునగ సాగు పై అవగాహన కల్పించాలని, ప్రతి వంద మంది రైతుల్లో కనీసం ఐదుగురు మునగ సాగు చేపట్టేగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రైతు కనీసం ఒక్క ఎకరం లో మునగ సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ వారంలో మునగ శాఖకు రైతులు సన్నద్ధం కావాలని, లేకపోతే ఈ సీజన్ లో అవకాశం కోల్పోతామని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు రైతులు మునగ సాగు చేయడం లో వచ్చే సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రైతులు మునగ సాగు పంట లాభదాయకమని కానీ వాటి మార్కెటింగ్ చేయుటకు తగు ప్రోత్సాహాన్ని కల్పించాలని, మునగ సాగులో కలుపు తీయుటకు సరైన యంత్రాలు కల్పించాలని, మునగ ఆకు పొడి చేయుటకు ఉపయోగించు యంత్రాలపై అవగాహన కల్పించాలని, పోడు భూముల్లో మునగ సాగు చేపట్టే రైతులకు బోర్ వేసుకునేలా అటవీశాఖ అధికారుల నుంచి అనుమతులు వచ్చేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు విన్నవించారు. దీనికి కలెక్టర్ ఆరుగాలం కష్టపడి సాగు చేసిన రైతు కు సరైన మార్కెటింగ్ అవకాశాలను కల్పిస్తామని, పోడు భూముల్లో సాగు చేసే రైతులకు బోర్ అనుమతుల కోసం అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతామన్నారు. మునగ సాగు లో జిల్లాలోని రైతులందరూ ఆదర్శ రైతులుగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని, రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఇప్పుడు మనం ధైర్యం చూపించే సమయం వచ్చిందని, మునగ సాగుపై అవగాహన పెంచుకొని, మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ మరియు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని రైతుల స్వతంత్రులుగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

రుద్రంపూర్, నవంబర్ 8 - ప్రభాతవార్త: సింగరేణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ స్థానిక సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కిష్టారం ఓసి ప్రాంగణంలోని కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టారం ఓసి ఉద్యోగులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ చేసి సింగరేణి ఉద్యోగులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ రాజకీయ ప్రస్థానం మొదలై 2006 లో జడ్పిటిసి గా , 2007 లో ఎమ్మెల్సీ గా , 2009 లో ఎమ్మెల్యే గా , 2018 లో ఎంపీ గా , 2021 కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షులుగా పార్టీ బాధ్యతలు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ అధిష్టానం నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు అప్పగించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న జిల్లాలలో నిరుద్యోగ





యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సింగరేణి సంస్థలు ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 ఉద్యోగాలు ఇప్పించే విధంగా యాజమాన్యం నుంచి సర్కులర్ ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో నూతనంగా 441 ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారని , మార్చి నెల నుండి ఇప్పటివరకు సుమారుగా 786 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందజేశారని తెలియజేశారు. సంస్థ సీ అండ్ ఎండి ఆదేశాల మేరకు సుమారు 2000 మందిని ఎక్స్టర్నల్ , ఇంటర్నల్ , ఖాళీగా ఉన్న పోస్టులలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకుల వయసు పెంపు విషయంలో ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 35 నుండి 40 వరకు వయోపరిమితి పెంపు కు సహకరించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగులకు ఉచిత ప్రమాద బీమా 1 ఒక కోటి రూపాయల వరకు వర్తింపజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహా సహకారాలతో సింగరేణి సంస్థ ఒప్పందం చేస్తుందని తెలియజేశారు. అనంతరం కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ లను కలిసి ఉద్యోగుల పల సమస్యలపై చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , నాగ ప్రకాష్ , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ సి.హెచ్.పి ) ఎండి.అశ్వక్ , డి.శ్రీనివాస్ , పోశం శ్రీనివాస్ , కలవల శ్రీనివాస్ , ఎండి.అఫ్రోజ్ , కాప హేమంత్ , అవునూరు రాజేశ్వరరావు , రాంసాగర్ , బాలయోగి , నరసింహారాజు , సిహెచ్ శ్రీధర్ , గడల రాజశేఖర్ , అక్బర్ పాషా , ఎం.రాజశేఖర్ , మేడిపల్లి బాలరాజు , నజీర్ , జి.శ్రీనివాస్ , మోగిని అన్వర్ , జే.బద్రు , జితేందర్ రెడ్డి , వామనమూర్తి , చంద్రశేఖర్ , ఎదునూరి హరి , కార్తీక్ , భవాని భ్రమరాంబ , ఏం.పిచ్చయ్య , కమల్ పాషా , కొంగ కొమురయ్య , నరసింహ , స్వామి , బాజీ సాహెబ్ మరియు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## జాతీయ సాధన సర్వే, జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయాలి....

కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: ఈ నెల 18, 19, 20 తేదీలలో జరిగే జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, అలాగే డిసెంబర్ 4వ తేదీన జరిగే జాతీయ సాధన సర్వే లను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వరా చారి ఆదేశించారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల, మరియు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో జిల్లా విద్యా శిక్షణా కేంద్రం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన దేశవ్యాప్తంగా జరుపబోయే జాతీయ సాధన సర్వే లో అన్ని పాఠశాలల వారు ఉత్సాహంగా పాల్గొని పాఠశాలకు వచ్చిన సర్వే బృందానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని, సర్వే రోజు పిల్లలు, ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరై సర్వే బృందానికి సహకరించాలని సూచించారు. ఈ సర్వే 3, 6, 9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే ప్రక్రియ, ప్రశ్నల స్వభావం, పాఠశాలల్లో సర్వే కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ. ఏ. నాగరాజ శేఖర్ వివరించారు. అనంతరం ఈ నెల 18,19,20 తేదీలలో అన్నపురెడ్డిపల్లి లో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించవలసిన ప్రాజెక్టుల గురించి జిల్లా సైన్స్ అధికారి శ్రీ. శ్రీ. చలపతి రాజు వివరించారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు మాట్లాడుతూ పదవ తరగతి నామినల్ రోల్స్ నింపడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## 17, 18న గ్రూప్3 పరీక్షలు: కలెక్టర్ జితేష్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 8 - ప్రభాతవార్త: ఈ నెల 17, 18న గ్రూప్3 పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా లో 39 పరిక్షా కేంద్రాలలో 13848 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ పరీక్షలు రెండు సెషన్ లలో ఉంటాయని 17న పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు, 18న పేపర్ 3 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి కమిషన్ వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్ లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే అభ్యర్థులు టెక్నికల్ హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ : 04023542185 లేదా 0402354 2187 సంప్రదించాలని, లేదా ఇమెయిల్ చేయవచ్చు అని సూచించారు.



## పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవరుచుకోవాలి



కొత్తగూడెం క్రైం, నవంబర్ 8 - ప్రభాతవార్త: పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవరుచుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటుఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది,ఆర్మడ్ రిజర్వు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు మరియు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు,మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే ఇకపై ప్రతి శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.యోగా,ధ్యానం వంటివి అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా,చురుకుగా పాల్గొనవచ్చని అన్నారు.కావున పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్,రమేష్,శివప్రసాద్,ఆర్ఐలు లాల్ బాబు,సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు మరియు సిబ్బంది హాజరయ్యారు.

## కుట్టుమిషన్లు వెంటనే అందజేయాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త: జిల్లాలో ముస్లిం మైనార్టీల కుట్టు మిషన్లను తక్షణమే పంపిణీ చేయాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కలిసి విజ్ఞప్తి చేశారు సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ . జారే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ నెల చివరి వరకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తామని లబ్ధిదారులు ఎవరు ఇబ్బంది పడవద్దని ఆయన హామీ ఇచ్చారు... ఈ సందర్భంగా జలాల్ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో తక్షణమే కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని లేకపోతే లబ్ధిదారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు .

## పండించిన ప్రతీ పంటకు మద్దతు ధర కల్పించాలి : పోతినేని

ములకలపల్లి, నవంబర్ 08 ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతీ పంటకు మద్దతు ధర కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి క్వింటాకు రూ.10వేలు ఇవ్వాలని, వరి పంటకు క్వింటాకు రూ.2800లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక దళారుల మోసంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. అన్నిరకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, ఎజె రమేష్, ముదిగొండ రాంబాబు, పొడియం వెంకటేశ్వర్లు, రావూజా, ఊకంటి రవికుమార్, నాగేశ్వరావు, నిమ్మల మధు, ముదిగొండ రాంబాబు, వీరస్వామి, అమల, లక్ష్మి, ప్రసాద్, శ్రీను, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో కార్మిక రాజ్య స్థాపనకై ఉద్యమిద్దాం

ములకలపల్లి, నవంబర్ 08 ప్రభాతవార్త:

అమరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడుతూ కార్మిక రాజ్య స్థాపనకోసం ఉద్యమిద్దామని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాజీవ్‌నగర్‌లో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించి కామ్రేడ్ మడకం ఎర్రన్న స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సభలో పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి కిషర్, నూపా భాస్కర్, నిమ్మల రాంబాబు, కోర్స రామకృష్ణలు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకోసం పోరాడటమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడి పీడనలు లేని సమ సమాజ స్థాపనకోసం కలలు కని ఎందరో తమ అమూల్యమైన జీవితాలను ఉద్యమం కోసం అంకితం చేసి నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేస్తూ ప్రాణాలు అర్పించారని అన్నారు. ఎర్రజెండా రెపరెపల్లో పోరాటాల సవ్వడిలో అమరమూర్తుల ఆశయాల స్వప్నాలను వీక్షించాలని, కమ్యునిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలు అర్పించారని వారిని యాది చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ సభలో అరుణోదయ కళాబృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరికంటి నాగేశ్వరావు, నూప సరోజిని, వెల్కమ్ చలమన్న, సున్నం కృష్ణ, చుక్క వెంకన్న, ఊటుకూరు జోగానందం, కృష్ణమూర్తి, రాజులు, గంగులు, నరేంద్ర, నాగరాజు, ధర్మరాజు, రాము, జయమ్మ, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో సీఎం జన్మదిన వేడుకలు



రుద్రంపూర్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ఆధ్వర్యంలో పెనగడప ధాన్యం కొనుగోలు సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రైతులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు 2 లక్షల రుణమాఫీ కింట ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు రైతుల కోసం ప్రభుత్వం చేపడుతుందని వారు తెలియజేశారు రేవంత్ రెడ్డి గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ముఖ్యమంత్రిగా ప్రజలకు చాలా సంవత్సరాలు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు మోగితే కరుణ కట్ట సంతోష్ కట్ట సత్యనారాయణ కట్ట శ్రీనివాసరావు గోరె బాబు కట్టా మహేష్ కాకెళ్లి రాంబాబు మన్నే నాగయ్య పావురాల సాంబ సంపూర్ణ రామారావు జలీల్ తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## ఎన్‌సీడీ ప్రోగ్రాంపై అవగాహన సదస్సు





పాల్వంచ, నవంబర్ 8 - ప్రభాతవార్త:

వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, సూపర్వైజర్లకు ఎన్‌పి ఎన్‌సీడీ ప్రోగ్రాం పాల్వంచ నందు మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ... 30 సంవత్సరాల పైబడిన వారందరికీ రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని వారిని గుర్తించి చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించాలని సూచించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారు సుమారుగా 543232 మంది ఉన్నారని వారిలో ఇప్పటివరకు 255895 స్క్రీనింగ్ చేయడం జరిగినది ఇంకా 287337 మందిని ఫిబ్రవరి 2025 వరకు స్క్రీనింగ్ నిర్వహించి పూర్తి చేయాలని కోరారు ఇప్పటివరకు రక్త పోటు 30692 మధుమేహం 16415 లతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సను అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధు వరుణ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత గారు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు

## తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు రేవంత్ రెడ్డి



పాల్వంచ టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు, ఆశాకిరణం రేవంత్ రెడ్డి అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి కారణజన్ముడని, తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత ఆయనదేనని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు బాంధవుడయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రము మరింత అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న అధ్యక్షత వహించగా కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కాల్వ భాస్కర్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, సాదం రామకృష్ణ, కాపా శ్రీను, మిరియాల కమలాకర్, ధర్మసోత్ ఉపేందర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, డిష్ నాగేశ్వరరావు, భాస్కర్ రావు, చాంద్ పాషా, దారా చిరంజీవి, నల్లమల్ల సత్యం, పులి సత్యనారాయణ, వాసుమల్ల సుందర్ రావు, పైడిపల్లి మహేష్, వుండేటి శాంతివర్ధన్, పాకలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీను, యమ్మన మల్లిఖార్జున్, భూక్యా గిరి ప్రసాద్, జర్పుల లింగ్య నాయక్, సామా వెంకట్ రెడ్డి, గంధం నర్సింహారావు, శనగ రామచందర్, జీవం రెడ్డి, బానోత్ బాలాజీ, నూనావత్ దేవా, గుడివాడ నారాయణ, నక్కా నర్సింహారావు, కామాచారి, కిలారు నాగ మల్లేశ్వరరావు, జాలే కరుణాకర్ రెడ్డి, కటుకూరి శేఖర్, నందిగామ జయరాజ్, బి నాగేశ్వరరావు, ధరావత్ రవితేజ, బానోత్ కోటి, ఏలూరి రామారావు, నాగారం కాలనీ ప్రసాద్, శెట్టి కమలాకర్, భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కూనంనేని సాంబశివరావును హాకీ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ లగడపాటి రమేష్ చంద్ కలిశారు. త్వరలోనే పరిష్కరిస్తామని అన్ని క్రీడా సంఘాల ప్రతినిధులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు తెలియజేశారు. క్రీడా సంఘాల ప్రతినిధులు ఇమామ్, అబ్దుల్ నబీ మహమ్మద్ పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## సన్నరకం ధాన్యంపై రూ.500బోనస్: కొత్వాల

పాల్వంచ టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబంధనల మేరకే రైతుల వద్దనుండి ధాన్యం సేకరించి సన్నరకం ధాన్యంపై 500 రూపాయలు బోనస్ పొందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్‌చైర్మన్ కొత్వాల అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకే కొనుగోలు చేసి, వారికి సన్నరకం ధాన్యంపై 500 రూపాయలు బోనస్ పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీసీఎంఎస్ ద్వారా 7 మండలాలో 27 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 202425 ఖరీఫ్ సీజన్ కు గాను ఖితిఖి గ్రేడ్ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నదని అన్నారు. సెంటర్ ఇంచార్జులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం వద్దనే ఇంచార్జులు వుండి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్ పాల్గొన్నారు.

## క్రెడిట్ సొసైటీ సభ్యులకు లాభాల వాటా పంచాలి

పాల్వంచ, నవంబర్ 8 - ప్రభాతవార్త:

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గత 5 సంవత్సరాల నుండి కేటీపీఎస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పాలకవర్గం సభ్యుల లాభాల వాటాను



పంచలేదని ఈలోగా పాలకవర్గం కాల పరిమితి ముగిసినట్లు జిల్లా కోపరేటివ్ అధికారి ప్రకటించినట్లు తమ యూనియన్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. గత పాలకవర్గం నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన త్రీ మెన్ కమిటీ నియమిస్తూ సొసైటీ సభ్యులకు నేరుగా వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు ప్రాఫిట్ షేర్ ను వేసేలా చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

పాల్వంచ టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహా రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లికృష్ణ, జాలే జానకిరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కాల్వ భాస్కర్,పట్టణ కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి నాయక్, కొమర్రాజు విజయ్,సాదం రామకృష్ణ, భువన సుందర్ రెడ్డి,దొప్పలపూడి సురేష్,మిరియాల కమలాకర్, బిఎన్ చారి,పెంకి శ్రీనివాస్, కట్టా సోమయ్య,జాలే కరుణాకర్ రెడ్డి,బానోత్ రాము నాయక్, ఓలపల్లి రాంబాబు,నల్లమల సత్యం,జల్లారపు నాగేశ్వరరావు, ఇజ్జగాని రవి గౌడ్,హెచ్చు మధు,సాంబయ్య, షేక్ షఫీ,సమ్మెట అప్పారావు,మెలిగె మహేష్, బుడగం కిరణ్, జమ్ముల శేఖర్,సదాశివ,శశి,ఎ భార్గవ్, వి.నతీష్, ఇమ్మానుయేల్, హుస్సేన్ నాయక్, స్వాతి రెడ్డి,మురారి పద్మ, నందిని తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# నేను నా మధిర పేరుతో 14 నుండి క్లీన్ అండ్ గ్రీన్‌కు శ్రీకారం

### -పెద్దదనం మధిరకు స్వాగతం పలకాలి -పెండింగ్ పనులు, అభివృద్ధి అంశాలపై దృష్టి సారించండి
### కలెక్టర్ తో కలిసి మున్సిపాలిటీ పై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం

*మధిర నవంబర్ 8 (ప్రభాతవార్త)*

నేను నా మధిర పేరుతో స్వచ్ఛమైన పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన మధిర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై కృషి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. శుక్రవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ తో కలిసి మున్సిపాలిటీ ఇరిగేషన్ రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. తొలుత మున్సిపాలిటీపై అధికారుల తో పలు అంశాలపై ప్రశ్నలను వేసిన ఆయన పలు సూచనలు చేశారు. పట్టణంలో నేను నా మధిర పేరుతో ఈనెల 14 నుండి పరిశుభ్రమైన చెత్తరహిత పచ్చదనంతో కూడిన పరిస్థితులు నెలకొనేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. రాయపట్నం బ్రిడ్జి ప్రాంతంలో ఉన్న చెత్తకుప్పలను తొలగించి పార్కు నిర్మాణం చేపట్టేలా చూడాలని అన్నారు. డంపింగ్ యార్డ్ పనులను పూర్తి చేసి చెత్తను అక్కడికి తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య వాహనాలు ట్రాక్టర్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని, వాటికి జిపిఆర్ఎస్ అమర్చాలని సిబ్బంది కి బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని సూచనలు చేశారు. మున్సిపాలిటీలో సిబ్బందిని వార్డుల వారిగా పారిశుద్ధ్య పనులను చేపట్టే దిశగా బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ట్యాంక్ బండ్ సుందరీకరణ, పట్టణంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పార్కులు వాటి పర్యవేక్షణ పై దృష్టి





సారించాలన్నారు. 2, 18, వార్డులతోపాటు శివాలయం ప్రాంతంలో ప్రత్యేక వరదరహిత చర్యలను చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వైరా నది ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై అధికారులతో సమీక్షించారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పూర్తయిన నేపథ్యంలో కొత్తగా అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశించారు. మున్సిపాలిటీ భవన నిర్మాణాన్ని చిరకాలం గుర్తుండి పోయేలా భవన నిర్మాణ ప్లాను తయారు చేయాలని ఆదేశించారు. మధిర పట్టణానికి వచ్చే ప్రజలకు పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం స్వాగతం పలికేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సంపత్ కుమార్ ను ఆదేశించిన ఆయన పట్టణంలో ఆక్రమణలు లేకుండా చూడాలని ప్రత్యేకించి డ్రైనేజీ కాలువల ఆక్రమణలతో చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. అలాగే ఇండ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలలో చెత్త చెదారాలు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత యజమానులకు నోటీసులు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరు చేసి సేకరించాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో నిజాయితీగా పనిచేయాలని అన్నారు. మున్సిపాలిటీ లో చేపట్టే అన్ని పనులకు కమిషనరే బాధ్యత వహించాలన్నారు. పట్టణంలో చేపట్టే పారిశుద్ధ్య పర్యావరణ చర్యలకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించేలా చూడాలని, ఈ సంకల్పంలో ప్రత్యేకించి మీడియా ముందడుగు వేయాలని ఆయన కోరారు. రెండో జోన్ కింద నీటి విడుదలపై సమీక్ష: మధిర ఎర్రుపాలెం మండలాలకు రెండో జోన్ కింద నీటి విడుదలకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటి లభ్యతను పరిగణలోకి తీసుకొని ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ జడ్పీచైర్మన్ కమల్‌రాజ్



*మధిరరూరల్, నవంబర్ 8, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో కనకదుర్గా కాటన్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమల్‌రాజ్ మాట్లాడుతూ సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి పదిరోజులైనా నేటికీ ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. తేమశాతం పేరుతో రైతులను దగా చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సీసీఐ కేంద్రంలో పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, పరిటాల పూర్ణచంద్రరావు, కటికల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఇసుక అమ్మకాలు

## ప్రభుత్వ స్థలాలు గుర్తించండి-మధిరలో ప్రభుత్వ ఐటిఐకోసం స్థలం ఎంపిక

*మధిర నవంబర్ 8 (ప్రభాతవార్త)*

మధిర నియోజకవర్గం పరిధిలో ఇసుక తరలింపు పై డిప్యూటీ సీఎం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వైరా మున్నేరు కట్టలేరు నదుల ద్వారా లభ్యమైన ఇసుకను స్థానికంగా ఉన్న స్వయం సహాయక సంఘాల గ్రూపుల ద్వారా విక్రయాలకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సమక్షంలో తాసిల్దారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు, అభివృద్ధి పనుల కింద చేపట్టే నిర్మాణాలకు ఇసుక కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గతంలో ఇసుకను సేకరించి మార్కెట్ యార్డుల్లో నిలువ ఉంచి టన్నుల వారిగా విక్రయించడం జరిగిందని



ఇదే క్రమంలో స్వయం సహాయక గ్రూపుల ద్వారా పారదర్శకమైన విక్రయాలకు చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ మార్గాల్లో ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకోవాలని, అందుకు మండల పరిధిలోని పర్యవేక్షణ అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు గుర్తించండి: మండల కేంద్రాలలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదిక తయారు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తహసీల్దారులకు ఆదేశించారు. నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మంజూరు చేయనున్న అభివృద్ధి పనులకు భవనాల నిర్మాణాలకు స్థలాల అవసరం ఉందన్నారు.ప్రభుత్వ ఐటిఐ కి స్థల ఎంపిక చేయండిమధిర నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ ఐటిఐ కి శాశ్వత భవన నిర్మాణానికి గాను పట్టణ పరిధిలో స్థలాన్ని గుర్తించాలని తాసిల్దార్ రాంబాబుకు డిప్యూటీ సీఎం సూచించారు. మండల పరిధిలోని సిరిపురం నుండి మధిర పట్టణం వరకు అనుకూలమైన స్థలాన్ని గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆయన ఆదేశించారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ సంధ్య

*మధిరరూరల్, నవంబర్ 8, (ప్రభాతవార్త):*



బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి ఇటీవల మధిరలోని శాంతిథియేటర్ వద్ద తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. రమేష్ మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఎన్.సంధ్య సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేపట్టి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను శుక్రవారం బాధితుడు రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్యకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## యాక్ట్‌ఫర్ హ్యాండిక్యాప్స్‌పై అవగాహన



*మధిరరూరల్, నవంబర్ 8, (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో మధిర పట్టణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇంప్లిమెంటేషన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ ఫర్ హ్యాండిక్యాప్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్.సంధ్య మాట్లాడుతూ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ అట్రాసిటీ 2016 యాక్ట్ ఫర్ హ్యాండిక్యాప్స్‌లో హక్కుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కొండా తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే వారు పేల్చిన బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లకు నష్ట పరిహారం ఇవ్వాలి

### ముదిగొండ అఖిలపక్ష కమిటీ డిమాండ్
### నేడు జిల్లా కలెక్టర్ ను కలవనున్న అఖిలపక్ష నాయకులు

*ముదిగొండ నవంబర్ 7*

ముదిగొండలో ఇటీవల నేషనల్ దారి కి అడ్డుగా ఉన్న గుట్టలను తొలగించేందుకు హైవే పవర్ మెక్ సంస్థవారు పేల్చిన బాంబు బ్లాస్టింగ్ ల వల్ల దెబ్బతిన్న ఇండ్లకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని గురువారం మండల తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ కి ముదిగొండ గ్రామ అఖిలపక్ష కమిటీ వినతి పత్రాన్ని అందజేశారు ఇచ్చిన నష్టపరిహారం కొద్దిమంది వ్యక్తులకి మాత్రమే ఇచ్చారని ఒకరిద్దరికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని నిజ నిర్ధారణ చేసి వెంటనే అట్టి నష్టపరిహారం ఇప్పించి వారిపై చర్యలు తీసుకోవాలని హైవే వారికి ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు సోమవారం లోపు తేల్చకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.నేడు జిల్లా కలెక్టర్ ని కలవనున్న బాధితులుఇదే విషయంపై జిల్లా కలెక్టర్ ని ముదిగొండ అఖిల పక్షం ఆధ్వర్యంలో కలవనున్నట్లు నాయకులు తెలిపారు నష్టపరిహారం ఇప్పించేంతవరకు వారికి అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మాజీ మండల ఉపాధ్యక్షులు మంకెన దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందరపు చినబాబు, బి ఆర్ ఎస్ నాయకులు మరియు బాధితులు పాల్గొన్నారు.

# భద్రాచల క్షేత్రంలో నిత్యం అఖండ హరినామ సంకీర్తన జరగాలి

**- ఆలయ ఈవోకు వినతిపత్రం సమర్పించిన భక్త రామదాసు వారసుడు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** తిరుమల తరహాలోనే భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి క్షేత్రంలోనూ నిత్యం అఖండ హరినామ సంకీర్తన జరగాలని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయశంకర స్వామి, భక్త రామదాసు పదవ తరం వారసులు కంచర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవికు వినతిపత్రాన్ని అందజేశారు. భద్రాచలం ఆలయ ప్రాంగణంలో భజన కళా బృందాలతో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక భజన సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయశంకర స్వామి ప్రసంగిస్తూ... ఆ సీతారామ స్వామికి గుడి కట్టించాలనే గొప్ప సంకల్పంతో ఎన్నో కష్టాలకు ఓర్చి భక్త రామదాసు కట్టించిన ఈ దివ్య భద్రాచల క్షేత్రంలో భక్తులు హరినామ సంకీర్తన గానం చేసుకునేందుకు ఇంత చోటు లేకపోవడం చాలా బాధాకరమని, దేవాదాయ శాఖ వారు వెంటనే స్పందించి, అఖండ హరినామ సంకీర్తనకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కల్పించి, భజన కళాకారులకు తగిన గౌరవ సదుపాయాలు కల్పించాలని కోరారు. తిరుపతి అనుబంధ పుణ్యక్షేత్రాలన్నింటిలోనూ అఖండ నామ సంకీర్తన జరగాలని, డిశంబరు 11న గీతాజయంతి సందర్భంగా తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం నుంచి టిటిడి ఏడీ భవనం వరకూ శోభాయాత్ర ఉంటుందని, కళా బృందాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరంభక్త రామదాసు ముని మనుమడు కంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ..భక్త శ్రీరామదాసు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అఖండ హరినామ సంకీర్తనే ఏకైక మార్గమని ప్రకటించారు. హిందూధర్మ పరిరక్షణలో భజన కళాకారులదే ప్రధానమైన పాత్ర అని, భజన కళాకారులను, భజన సంస్కృతిని కాపాడుకోవాలని ఖదిజ్ఞాసి మల్లికావల్లభ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికావల్లభ, వనం నంద, నాగేంద్ర, భజన కోలాటం గురువులు మణికంఠ, దాసరి గోపి, కుమ్మరి శంకర్, అనుగోజు నర్సింహాచారి, వినోద్, మహేందర్, ఖదిజ్ఞాసి బాలసుబ్రమణ్యం, ఖదిజ్ఞాసి వీరన్న, వరలక్ష్మి, సుభద్ర, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకి స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం కల్చరల్ నవంబర్ 8 ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం స్వర్ణకవచాలంకరణ నిర్వహించారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు అనంతరం ఆరాధన సేవా కాలం అభిషేకం నిత్య బలిహరణం తదితర నిత్య పూజాది కార్యక్రమాలు యథా విధిగా జరిపారు. అనంతరం మండపం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కళ్యాణం కన్నుల పండుగగా జరిపించారు.

# ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు



**చర్ల : ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో మావోయిస్టు పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇద్దరు మావోలు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టిన నక్సలిజం నిర్మూలన మరియు పునరావాస విధానం "నియాద్ నెలా నార్" పథకం ప్రభావంతో అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిభిరాలను ఏర్పాటు చేయడం మావోయిస్టులను కట్టడి చేస్తుంది. ఈ క్రమంలో మావోలు పోలీసులకు లొంగిపోతున్నారని పోలీసు ఉధికారులు తెలిపారు. ఇద్దరు లొంగిపోవడాని ఆర్ ఎఫ్ టీ కొంటా మరియు 50 219 కార్ప్స్ సిఆర్పీఎఫ్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. లొంగిపోయిన వారిలో వంజం రమ (మిలీషియా సభ్యుడు) దిర్దో పొజ్జా తండ్రి దేవా (మిలీషియా సభ్యుడు) లొంగిపోయిన మావోయిస్టు వివరాలను సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ రెహాన్ అలీ ఖాన్, 219 కార్ప్స్ సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ కుమార్ 50 కార్ప్స్ సిఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ అవిలాష్ టాండన్ తెలిపారు.

## దరఖాస్తులు ఆహ్వానం

**బూర్గంపహాడ్, నవంబర్ 8,ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు వంట చేసేందుకు వంట మనిషి పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎదు సింహరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పదోతరగతినుల్తై ఉండాలి 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసు గలవారై ఉండాలి సమూహానికి వంట చేయగల అనుభవం ఉండాలని ఆయన పేర్కొన్నారు. సెలక్షన్ ప్రక్రియ లో భాగంగా వంట ప్రదర్శన చేయవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు ఆసక్తిగల మహిళలు ఈనెల 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండల విద్యాశాఖ కార్యాలయం నందు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.

# మత్స్య సంపదతో గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**చర్ల: ప్రభాతవార్త :** మత్స సంపదతో గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు అన్నారు. తాలిపేరు మద్యతరహా ప్రాజెక్ట్ లో మత్సశాఖ ఆద్వర్యంలో సుమారు నాలుగు లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలిపేరు జలాశయం ఈ ప్రాంత రైతులకు గిరిజనులకు మత్సకారులకు జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. గిరిజనలు సొసైటీ గా ఎర్పడి జీవనోపాధి పొందడం అభినందనీయం అన్నారు. ఈ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి ఇంతియాజ్ ఎంఆర్ వో శ్రీనివాస్ ఎంపిడివో ఈదయ్య ఎంపివో వళీ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## చత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు
# ఇద్దరు మావోయిస్టులు మృతి




**చర్ల: ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో శుక్రవారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మద్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. ఊసూరు బ్లాక్ పరిధిలోని బాసగూడ కోమటిపల్లి పావేడు తెర్రం అటవి ప్రాంతంలో మావోయిస్టలు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ అటవి ప్రాంతంలో పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు రేఖపల్లి కోమటిపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టలు తారసపడటంతో ఇరువురి మద్య ఎదురుకాల్పలు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో యునిఫాం దరించిన ఇద్దరు మావోయిస్టలు మృతిచెందారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన బలగాలకు ఎస్ ఎల్ ఆర్ తుపాకీ ఇతర ఆయుధ మందుగుండి సామాగ్రి లభ్యం అయ్యాయని పోలీసు అధికారులు వెల్లడించారు.





# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బూర్గం పహాడ్ ,నవంబర్ 8,ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో లక్ష్మీపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదం వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బూర్గంపహాడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి యువజన నాయకులు భజన ప్రసాద్ ర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, బీసీ సంఘం మండలాధ్యక్షుడు దాసరి సాంబ, టౌన్ ఉపాధ్యక్షు లు చిప్పారాజు, కాంగ్రెస్ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, పోలుకొండ ప్రభాకర్ , ఎం లక్ష్మణ్ ,యువజన కాంగ్రెస్ నాయకులు పుట్టి లక్ష్మీనారాయణ , ఎస్.కె రహీంఖాన్, రాంబాబు నరేష్ , కేసుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.



## పలు డివిజన్‌లో శానిటేషన్ పనుల పరిశీలన

### అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 8, ప్రభాత వార్త:** ఖమ్మం నగరంలో 24, 46,48. 53 డివిజన్లో శానిటేషన్ సరిగా జరగట్లేదని కాలువలు సరిగా తీయట్లేదు అని కంప్లైంట్స్ ఆఅ డివిజన్ ప్రజలు ఇవ్వగా అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శుక్రవారం సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకోసారి ఇలా కంప్లైంట్స్ రాకుండా చూసుకోవాలని మళ్లీ కంప్లైంట్స్ వస్తే వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగినది.ఆ డివిజన్లో కాలువ తీసే వాటిపై రిజిస్టర్లు సంతకాలు చేపిస్తున్నారా లేదా అనేది పరిశీలించి సంతకాలు చేయించకుండా ఉన్న జవాన్‌నీ ఎక్కడ కాలువ తీసిన ఆ ఇంటి వారితో సంతకాలు తీసుకోవాలని అన్నారు.డివిజన్లో ఎంతమంది వర్కర్స్ పనిచేస్తున్నారు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు శానిటేషన్ ప్లాన్ ఏ విధంగా చేస్తున్నారనేది పరిశీలించడం జరిగినది. కాలువను తీయటానికి ఎంత మందిని పెట్టారు ట్రాక్టర్ మీద ఎంతమంది వర్క్ చేస్తున్నారు అనేది పరిశీలించడం జరిగింది





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగతులు



**ఖమ్మం విద్యా విభాగం , ప్రభాత వార్త:** టి శాట్ కార్యక్రమాలకు స్టేట్ రిసోర్స్ పర్సన్ గా ఇంగ్లీషు లాంగ్వేజ్ ఎన్రిచ్మెంట్ కోర్స్ శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన వడ్డే చంద్రశేఖర్ చే స్థానిక న్యూఇరా పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సంసిద్ధత, వివిధ పాఠ్యాంశాలను బోధించే సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు , పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన ఫలితాల సాధనకు అవసరమైన మెలుకువలను ఈ శిక్షణా తరగతులలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి రమణారావు, డైరక్టర్ డా పి. భూమేశ్వరరావు, అకడమిక్ క్వాలిటీ మేనేజర్ జి.గోపాలకృష్ణ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించారు.

## పెండింగ్ జీతాల సమస్యపై పంచాయతీ సిబ్బంది డి.పి.ఓ.కి వినతి



**రఘునాథపాలెం, నవంబర్ 08, ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగు జీతాలు మరియు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అనేక నెలలుగా పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులతో పస్తులుంటూ పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ సిబ్బందికి రావాల్సిన జీతాలు విడుదల చేయాలని ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా డి.పి.ఓ.ఆశాలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న పంచాయితీ సిబ్బందికి గత 5 నెలల నుండి జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 5వ తేదిన రెండు నెలల జీతాల చెక్కులు ఇవ్వటం జరిగిందని కానీ ఇంతవరకు సిబ్బంది అకౌంట్లో జీతాలు జమ కాలేదన్నారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి కార్యక్రమమైనా సిబ్బందితో పని చేపిస్తున్నారని కాని పని బారెడు జీతం బెత్తెడు అన్న చందంగా ఉందన్నారు. పంచాయతీ సిబ్బందికి పని భారాన్ని తగ్గించాలని,సిబ్బందికి ఉద్యోగ భద్రతా కల్పిస్తూ సర్కులర్ జారీ చేయాలని కోరారు. మళ్లీ పర్సస్ విధానం సవరించి పాత పద్ధతి వలే క్యాటగిరి వలె ఇవ్వాలని, ప్రతి నెల 1వ తారీఖు జీతం వచ్చే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. పంచాయితీ రాజ్ శాఖలో పనిచేస్తున్న వారికి మొదటి తారీఖు జీతం ఇవ్వాలని పంచాయితీ రాజ్ మంత్రిగారు స్టేట్మెంట్ ఇచ్చారు దానిలో పంచాయితీ సిబ్బంది ఉన్నామా ? లేమా ? మాకు దీర్ఘకాలికంగా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని క్రమం తప్పకుండా ప్రతి నెలా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో దశలవారీగా అవసరమైతే నిర్వధికంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దాసరి చెన్నారావు, బి.కృష్ణారెడ్డి, కె.మహేష్, రాందాస్, మంగీలాల్, రాజగోపాల్, వివిధ మండల నాయకులు కె.నాగేశ్వరరావు, సీతారాములు, శ్రీనివాస్, మధు, విజయ్ శేఖర్, ఉపేంద్ర, రాజు, రామకృష్ణ, శ్రీనివాసరావు, జాన్, వెంకటేశ్వర్లు, దేవేందర్, రాము, కనకరాజు, సందీప్, సాంబశివరావు, కళావతి, రేణుకా, విజయ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 8 ప్రభాత వార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గ తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నము ఫౌండేషన్ లో మానసిక వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం 16వ డివిజన్లో కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో... వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందరపు మనోహర్, నాలం సతీష్, తుపాకుల శ్రీను, కృష్ణ మోహన్ , నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగులు మీరా ,తుంపరాల కృష్ణ మోహన్,నాళం సతీష్, యలనాటి కోటేశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు....




## వెంటనే జర్నలిస్టులకు సభ్యత్వాలు ఇవ్వాలి : టీడబ్ల్యూజేఎఫ్

### ఇళ్ల స్థలాల ప్రక్రియలో ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదు

### జర్నలిస్టులకు మేలు చేసేలా ఉండాలి ..


### లేనిపక్షంలో ఆందోళనలు: టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ



**ఖమ్మం నవంబర్ 8 ప్రభాత వార్త:** ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన సభ్యత్వ రశీదులను వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్ లో శుక్రవారం సమావేశం జరిగింది. స్తంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి అర్హులైన 320 మందికి పైగా జర్నలిస్టులు రూ.1,100 చెల్లించి... డిక్లరేషన్ ఫామ్ లు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇంతవరకూ సభ్యత్వ రశీదులు ఇవ్వకపోవడాన్ని సమావేశం తప్పు పట్టింది. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్), టీడబ్ల్యూజేఎఫ్ తో పాటు సొసైటీ పాలకవర్గం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినా ఇళ్ల స్థలాల ప్రక్రియలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. కనీసం సభ్యత్వాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉంటే ఇళ్ల స్థలాలు ఎప్పటికి వచ్చేదని కమిటీ ప్రశ్నించింది. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ సొసైటీ తీరే ఇలా ఉంటే.. భవిష్యత్తులో నియోజకవర్గాలు, మండలాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఎలా ఇప్పించగలుగుతామని సభ్యులు ప్రశ్నించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం పై సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతిపత్రం ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నిర్ణయించింది. యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు... భవిష్యత్తు పోరాటాల కార్యాచరణ ఎలా ఉండాలో ఈ సమావేశం చర్చించింది. అక్రిడిటేషన్ ల విషయంలో రాష్ట్రస్థాయిలో జరుగుతున్న చర్చలు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మేలు చేసేలా ఉండాలే తప్ప నష్టం చేస్తే మాత్రం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అంజయ్య, సహాయ కార్యదర్శి మోహన్ రావు, నాగుల్ మీరా, సభ్యులు శ్రీధర్, కె. శివారెడ్డి, చంద్రశేఖర్, బంకా వెంకటేశ్వర్లు, వీసారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బట్టల దుకాణానికి ఫైన్ విధించిన మున్సిపల్ అధికారులు

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 8, ప్రభాతవార్త:–** నగరంలో 45వ డివిజన్‌లో ఓ బట్టల దుకాణం వారు రోడ్డు మీద చెత్త వేసినందుకు మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది 2వేల రూపాయలను ఫైన్ విధించడం జరిగింది.ఎవరైనా రోడ్లపై చెత్త వేసిన వారికి ఫైన్ విధించడం జరుగుతుందని దుకాణ యాజమానులను మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య తెలిపారు.నగర ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగతులు

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 11, ప్రభాతవార్త:** టి–శాట్ కార్యక్రమాలకు స్టేట్ రిసోర్స్‌పర్సన్‌గా, ఇంగ్లీషు లాంగ్వేజ్ ఎన్‌రిచ్‌మెంట్ కోర్స్ శిక్షణా తరగతులకు రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించిన వడ్డే చంద్రశేఖర్‌చే స్థానిక న్యూఇరా పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సంసిద్ధత, వివిధ పాఠ్యాంశాలను బోధించే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన ఫలితాల సాధనకు అవసరమైన మెలుకువలను ఈ శిక్షణ తరగతులలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డా.పి.భూమేశ్వరరావు, అకడమిక్ క్వాలిటీ మేనేజర్ జి.గోపాలకృష్ణ, రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించిన చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది.






# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**-సీఎం రేవంత్‌రెడ్డికి హ్యాపీ బర్త్‌డే శుభాకాంక్షలు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్08*

మణుగూరులో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి హ్యాపీ బర్త్ డే సీఎం రేవంత్‌రెడ్డి సార్ అంటూ ఎమ్మెల్యే పాయం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆయూరారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని కోరారు. ప్రజల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని తిరుగులేని నాయకుడిగా ఎదిగారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటున్నారని, మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివసైదులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్08:*



సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, నిబద్ధతతో విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్ అన్నారు. ఆయప శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన సంక్షేమ అధికారులు, పీవోఏ, ఆయా డిపార్టుమెంట్‌ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి పనిని ఇన్‌టైంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీవైపీఎం అవినాస్, సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, వి. రామేశ్వరరావు, ఓంకారుబాబు, మధు, రామచందర్, నర్సింహారావు, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఈఏ బీటీపీఎస్ బ్రాంచి సెక్రటరీగా శ్రీనివాసరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్08:*



తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోషియేషన్(టీజీపీఈఏ) భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) బ్రాంచి కమిటీ సెక్రటరీగా ఎస్.శ్రీనివాసరెడ్డిని, అదనపు కార్యదర్శులుగా సి.వెంకటకృష్ణ, సీహెచ్.శ్రీకాంత్, కోశాధికారిగా ఎం.వెంకటేశ్‌లను ఎన్నుకున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈనెల 7న హైదరాబాద్‌లో నూతన కమిటీని ఎన్నుకన్నట్లు ఇప్పటివరకు బ్రాంచి సెక్రటరీగా చేసిన బి. రవిప్రసాద్‌ను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నట్లు, నూతన కమిటీ పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుందని, ఈ ఎన్నికలకు బీవీఎన్. ఉదయ్ కిరణ్ ఎలక్షన్ అధికారిగా వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.రత్నాకర్, సదానందం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం(సెక్యూరిటీ) చందాను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్08:*



సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పోరేట్ సెక్యూరిటీ సీఎం కార్యాలయంలో జీఎం (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణను శుక్రవారం మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు ఆదేర్ల సురేందర్, ఆవుల నాగరాజు, శనిగరపు కుమారస్వామిలు కలిశారు. ఇటీవల సింగరేణి సీఎం(సెక్యూరిటీ)గా పదోన్నతి పొందిన సందర్భంగా చందా లక్ష్మీనారాయణకు పూలగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పన్ను మినహాయింపునకు చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్08:*



సింగరేణి సంస్థ యాజమాన్యం కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా కార్మికుల అలవెన్స్‌లపై పన్ను మినహాయింపుకు చర్యలు చేపట్టాలని మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో మమ్ముల్ని గెలిపిస్తే ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని చెప్పి కార్మికుల ఓట్లతో గెలిసిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎక్కడ ఉన్నారని. అక్టోబర్ నెల వేతనంలో ఒక్కో కార్మికుడికి రూ.30వేల నుంచి రూ.50వేల వరకు ఆదాయపు పన్ను కోత విధించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఇన్కమ్ టాక్స్ రద్దు చేయిస్తాం, పన్ను మినహాయింపు తీసుకువస్తామని చెప్పిన అధికార పార్టీ నాయకులు ఇంతవరకు మాట్లాడక పోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నిలబెట్టుకోవాలన్నారు. సింగరేణి సంస్థలో కార్మికులకు పన్ను రూపంలో ఎంతో అన్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి ఎస్పీ

*కరకగూడెం,ప్రభాతవార్త*

పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ శెట్టి ఆదేశించారు. శుక్రవారం కరకగూడెం పోలీసస్టేషన్ ను సందర్శించి, పోలీసస్టేషన్ సిబ్బంది పనితీరు గురించి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉం టూ ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధం గా భరోసా కల్పించాలన్నారు. పోలీసస్టేషన్ పరిధిలో క్రైం రేటును మరింత తగ్గించేందు కు కృషి చేయాలని ఆదేశించారు. కేసులను త్వరగా పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి, ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా కల్పించాలని చెప్పారు. ఆయన వెంట ఏడుల్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో అన్నదానం రక్తదానం చేసిన యువకులు**

*అశ్వాపురం, నవంబర్ 08, ప్రభాతవార్త.*



టీపీసీసీ ప్రెసిడెంట్ గా రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో బస చేసిన గొల్లగూడెం సమీపంలోని ఖాళీ స్థలంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుల సహకారంతో, పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ ను కట్ చేసి సంబు రాలు జరుపుకున్నారు. సీతారామపురం, మంచి కంటి నగర్ వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. అనంతరం బట్టా మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమానికి రేవంత్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. గాదె కేశవరెడ్డి, బట్టా విజయ్ గాంధీ, గాదె వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బెతం రామకృష్ణ, బట్టా సత్యనారాయణ, పోడియం అనిల్, బచ్చు వెంకటరమణ, చెంచల రాము, మొగిల్ల వెంకట్ రెడ్డి,నాగరాజు, బరసు సంపత్, బర్ల కిరణ్, భూతం వెంకన్న, తోట కృష్ణయ్య, గొల్లపల్లి నరేష్,దునుకు రాము, కోలా శశికాంత్, బొబ్బలు వీరన్న, తోట సత్యనారాయణ మరియు యువజన నాయకులు, కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలప స్వాధీనం వ్యక్తిపై కేస్ నమోదు

*కరకగూడెం, ప్రభాతవార్త*

అనుమతులు లేని టేకు కలపను స్వాధీనం చేసుకొని ఫారెస్ట్ అధికారులు ఓ వ్యక్తిపై కేస్ నమోదు చేసిన నట్లు అనంతారం ఎఫ్ఎస్ఓ గోవింద్ తెలిపారు . అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారంతో అనంతారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో శుక్రవారం తనిఖీలు చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా కలపను నిల్వ ఉంచగా దానిని స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేస్ నమోదుచేసి రూ. లక్ష జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.అంతేకాకుండా పాత కలపను వినియోగించాలంటే ఖచ్చితంగా అటవీ శాఖ అనుమతులతో పాటు గ్రామ పంచాయతీ తీర్మానం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేసారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ రోజా, లక్ష్మినర్సు, బేస్ క్యాంపు సిబ్బంది. ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.



# మోసం చేసినందుకే బీఆర్ఎస్‌ను గద్దెదించారు: కాంగ్రెస్



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* పదేండ్ల పాటు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయడమే కాకుండా రాష్ట్రాన్ని దివాలా తీసినందుకే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గద్దెదించారని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుడు దొడ్డ డానియేల్, పులిసైదులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న ఆరోపణలను వెంటనే వెనక్కితీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో తగిన గుణపాఠం తప్పదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతికత బీఆర్ఎస్ పార్టీకి లేదని అధికారం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమికాదని గుర్తు చేశారు. పదేండ్లపాటు మంచి పాలన అందిస్తే రేగాకాంతారావును, బాణోతు హరిప్రియను ప్రజలు ఎందుకు చిత్తుగా ఓడిస్తారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచిన స్వార్ధంకోసం బీఆర్ఎస్‌లోకి వెళ్లి భూదందాలు, ఇసుక మాఫీయా, నమ్మిన నాయకులనే నట్టేట ముంచిన విషయాలను ప్రజలు గమనించారు కాబట్టే ఇంటికి పంపించారని ఇవన్నీ కప్పిపుచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీపై, రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేసుకుంటూ కాలం వెల్లతీయాలనే కుసంస్కృతిని మానుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే 5 గ్యారెంటీలు అమలు చేస్తున్నామని త్వరలోనే అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. 10 సంతవత్సరాలలో బీఆర్ఎస్ చేయలేని సంక్షేమ పథకాల అమలును 11 నెలల్లో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సర్కార్ చేయడంతో ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తూ ప్రతిఒక్కరి సమస్యను సామరస్యంగా వింటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీపై విమర్శలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలే బుద్ధిచెప్పాల్సి వస్తుందని అన్నారు. తమకు ఎవర్నీ టార్గెట్ చేయాల్సిన అవసరం లేదని అలా ఆలోచిస్తే బయటకూడా తిరగరని స్పష్టం చేశారు. పదేండ్ల పాటు అందరినోళ్లు మూయించి దొరికిన కాడికి దోచుకోవడంతో పాటుగా భూకబ్జాలు, బెదిరింపులతో కాలం వెల్లతీసిన మీకు కాంగ్రెస్ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ సమావేశంలో సుదర్శన్‌కోరి, జాఫర్, పర్రె శ్రీను, కిరణ్, హరికృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

# గిరిజన, ఆదివాసీలను దోచుకుంటున్న మద్యం సిండికేట్



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి ప్రాంతాలో నివసించే గిరిజన, ఆదివాసీ ప్రాంతాలలో ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా బెల్టుషాపులను ఏర్పాటు చేసి మద్యం సిండికేట్ దందాతో ప్రజలను దోచుకుంటున్నారని సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేశ్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవిరాథోడ్ అన్నారు. శుక్రవారం బెల్టుషాపుల నిర్వాహకులపై, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న సిండికేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇల్లెందు ఎక్సైజ్ కార్యాలయంను ముట్టడించారు. మద్యం విక్రయాలకు సంబందించిన నిబంధనలు ఉన్నప్పటికీ మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి వైన్స్‌లో అమ్మాల్సిన మద్యాన్ని గోదాముల్లోకి తరలించి అక్కడి నుంచి బెల్టుషాపులకు అధిక ధరలకు విక్రయించుకుంటూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారని అన్నారు. పగలు రాత్రి అనే తేడాలేకుండా బెల్టుషాపుల్లో గ్రామాల్లో మద్యంను విక్రయిస్తూ అమాయక ప్రజలను మద్యంకు బానిస చేస్తూ ఒక్కో క్వార్టర్‌కు, బీరుకు రూ.50కిపైగా వసూళ్లకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇదంతా కళ్లెదుటే జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఎక్సైజ్ నిబంధనలకు విరుద్దంగా 1/70, పీసా చట్టాలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న సిండికేట్ దందాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వీధికి రెండు మూడు చొప్పున వెలిసిన బెల్టుషాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలకే మద్యంను విక్రయించాలని ఆ దిశగా చర్యలు తీసుకోవలని అమాయక గిరిజన, ఆదివాసీ ప్రజల నుంచి అధిక ధరల పేరుతో దోచుకుంటున్న చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు ఎక్సైజ్ అధికారులే బాద్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, భూక్య శ్రీను, ధర్మ జాగరణ, రామచంద్రనాయక్, మంగీలాల్ నాయక్, బోడ రమేశ్, లావుడియా వెంకటేశ్, భానోత్ నాగరాజు, బాదావత్ సురేశ్‌నాయక్, లాలు నాయక్, బాలు, కిషన్, సేవాలాల్ సేన మండల, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వీరులను కన్న పోరాటాల పురిటిగడ్డ గుండాల



*గుండాల, ప్రభాతవార్త:* ప్రజల సమస్యలే అజెండాగా ప్రజల హక్కులకై పోరాడిన ఎంతో మంది వీరులను కన్న పోరాటాల పురిటిగడ్డ గుండాల ప్రాంతమని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన ప్రజాపంథా మండల కార్యదర్శి కొమరం శాంతన్న, గొగ్గెల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అమరవీరుల వారోత్సవాల లో బాగంగా కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద ప్రజాపోరాటాలలో ప్రాణాలర్పించిన వీరులకు, వీరవనితలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల పోరాటాల ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకోగలిగామని అన్నారు, పోడుభూములకు పట్టాలు, విద్య వైద్యం, గిట్టుబాటు దరలు,సాగునీరు, తాగునీరు, రహదారుల సమస్య, మార్కెట్ సమస్యలను అధిగ మించగలిగామన్నారు. ఉద్యమాల సమయంలో కాచనపల్లి అమరవీరులు కామ్రెడ్‌లు ఎల్లన్న, బాటన్న, దొరన్న, పగడాల వెంకన్న, రాయల చంద్రశేఖర్, రవన్న,డీవీకే, నీలం రామచద్రయ్య, జంపాల, పోట్ల రామనర్సయ్య, చంద్ర పుల్లారెడ్డి, పైలవాసు దేవరావు, బిక్కు మియా, లింగన్న, పాష, మురళి వంటి వారు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలను కొనసాగించారని గుర్తు చేశారు. అనునిత్యం పేదల పక్షాన నలిబడి పేదల రాజ్యంకోసం పరితపించి అమరులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్ర వెంకన్న, ఈసం చంద్రన్న, కల్తి పాపన్న, పరిషిక లక్ష్మన్న, కుంజ రమేశ్, కల్తి రామన్న, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, కోడూరి జగన్, దుగ్గి రాంబాబు, ఈసం సమ్మన్న, డి.సమ్మన్న, ఏడూర్ల రామనాథం, జోగ సారన్న, గౌరయ్య, కుంజా నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట రేవంత్‌రెడ్డి పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియేల్, పులిసైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను అందించేలా పాలన కొనసాగుతుందని అన్నారు.

తెలంగాణ ప్రజల ఆశీస్సులతో సీఎం రేవంత్‌రెడ్డి నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నేత పులిగండ్ల మాదవరావు, సుదర్శన్‌కోరి, పర్రె శ్రీనివాస్, జాఫర్, కమల్‌కోరి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఘనంగా భవాని హోటల్ ప్రారంభోత్సవం





*టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 08:* టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం నూతనంగా ప్రారంభించిన భవాని హోటల్‌ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవాని హోటల్‌లోని టీ, టీఫీన్‌ను పరిశీలించి,హోటల్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచనలు ఇచ్చారు. కస్టమర్లకు రుచికరమైన నాణ్యతతో తిను పదార్థాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, నాయకులు భూక్య దళ్‌సింగ్ నాయక్ మండల నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



*టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 08:* టేకులపల్లి మండల కేంద్రంలోని సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలను చేశారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్. మండల అధ్యక్షులు దేవానాయక్,రసమళ్ల నర్సయ్య, బండ్ల రజనీ, కోరం ఉమా, ఇస్లావత్ రెడ్యానాయక్,శ్యామ్, శివలాల్, లక్కినేని మురళి, భూక్య చందర్, బోడ సరిత, మోకాళ్ళ పోషాలు, అర్జున్‌రావు, రజీయ బేగం, భూక్య ఈశ్వర్, ధర్మ, హనుమంతు రాజు పాల్గొన్నారు. కోయగూడెం ఉపరితల గని అవరణలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎఐటీయూసీ నాయకులు భూక్య నాగేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ అశోక్, కొంకర వేంకటేశ్వర్లు కార్మికులు పాల్గొన్నారు.

### కాలుష్యనివారణకు బయోడీజిల్ దోహదం చేస్తుంది

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



దేశంలో కాలుష్య నివారణకు బయోడీజిల్ ఎంతగానో దోహదం చేస్తుందని బయోడీజిల్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఇండియల్ ఆయిల్ వరంగల్ డివిజనల్ మేనేజర్ సురేశ్, కొత్తగూడెం సేల్స్ ఆఫీసర్ ప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం ఇల్లెందు జనప్రియ ఫిలింగ్ స్టేషన్‌లో వినియోగదారులకు అవగాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం కాలుష్యాన్ని నివారించే కార్యచరణను రూపొందిస్తుందని అందులో బాగంగానే బయోడీజిల్‌ను తీసుకొచ్చిందని అన్నారు. ఇండియన్ ఆయిల్ బంక్‌లలో డీజిల్ కలర్ మారిందని వినియోగదారులు అపోహ పడుతున్నారని అందులో బాగంగానే సందేహాలను నివృత్తి చేసేందుకు రెండు రోజుల పాటు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. బయోడీజిల్ వల్ల డీజిల్ రంగు మారుతుందని 7శాతం బయోడీజిల్, 93శాతం డీజిల్ ఉంటుందని బయోడీజిల్ వల్ల వాహనాలు చెడిపోవడం, మైలేజ్ తక్కువగా రావడం వంటి సమస్యలు ఏమీ ఉండవన్నారు. దేశవ్యాప్తంగా 40శాతం ఇండియన్ ఆయిల్, 60శాతం అమ్మకాలు 4 సంస్థల ద్వారా అమ్మకాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. బయోడీజిల్, పెట్రోల్‌వల్ల కాలుష్యంను నివారించే అవకాశం ఉందన్నారు. బయోడీజిల్‌పై ప్రజలకు ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనప్రియ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని సతీశ్, సాహూ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,8,ప్రభాతవార్త*

ఔ;మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో జిసిసి ద్వారా వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం ప్రారంభిచారు. రైతులు వరిధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని జిసిసి కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయ్యలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు చేయ్యలని ఆధికారులకు ఎమ్మెల్యే సుచించారు.

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే...

మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మ వారి అలయ ప్రారంబోత్సవంలో పాల్గోని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### స్పోర్ట్స్ మీట్ ప్రారంబోత్సవంలో...

మండట కేంద్రంలోని సెంట్ మేరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిల్డ్రన్స్ డే సందర్బంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం క్రిడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. తదుపరి స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యేను శాలవతో సత్కరించారు.

### ఘనంగా ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు..



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా దమ్మపేట అయ్యప్ప దేవాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గండుగులపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కాంగెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహిచారు. ముందుగా ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల అనందోత్సవల నడుమా కేక్ కట్ చేసి అందరికి పంచారు. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు నడిపించాలని అకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమనులు పాల్గోన్నారు.

## నాన్‌టీచింగ్ సిబ్బందిని ప్రభుత్వం గుర్తించాలి



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త:*

పలు యూనివర్శిటీల్లో పనిచేస్తున్న టైమ్‌స్కేల్, డైలీవేజ్, ఎన్ఎంఆర్ కాంటిజెంట్, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ తదితర నాన్‌టీచింగ్ సిబ్బందిని ప్రభుత్వం గురి _ంచి క్రమబద్ధీకరించాలని తెలంగాణ యూనివర్శిటీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం పద్మశ్రీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో అమీర్ అధ్యక్షతన



జరిగిన యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న నాన్‌టీచింగ్ సమస్యలు పరిష్కరించడలో పాలకులు నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు. కనీస వేతనాలు అందించడంలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. 8గంటల పనివిధానం అమలు చేయకుండా 10గంటల పని విధానం అమల్లో ఉండటంతో పనిభారం తీవ్రంగా నాన్‌టీచింగ్ సిబ్బందిపై ఉందని కనీస వేతనం రూ.26వేలు, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, జీవో 16 ప్రకారం యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను యూనివర్శిటీలో పనిచేస్తున్న టైమ్‌స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులతో భర్తీ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రశూతి సెలవులు మహిళా ఉద్యోగులకు 6నెలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, సాలార్, రమేష్, తిరుపతిరెడ్డి, షాకీర్, ఆశ, అనిత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పనితీరుపై ఎమ్మెల్యే జారె ఆగ్రహం

*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,8,ప్రభాతవార్త ;*

మండల పరిధిలోని అంకంపాలెం ఏకలవ్య పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాలలోని రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచి పాత మెను అనుసరిస్తు విద్యార్థులకు అహారం అందించటాన్ని గ్రహించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చారించారు. విద్యార్థులకు అర్ధం అయ్యే విధంగా పాఠలు బోదించాలని అదేశించారు.

## ముగిసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,8,ప్రభాతవార్త*



;మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టి.సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజికి సేవాను ఒక బాధ్యతగా అలవరుచుకోవాలని, వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞనంపై అవగహన పెంపోందించుకుని వ్యవసాయ రంగా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ రైతుల అభివృద్ధికి ఆయిల్ దిగుబడి పెంచాటానికి ఆయిల్ ఫెడ్ చేస్తున్న కృషిని రైతులకు, విద్యార్థులకు వివరించారు. రైతులు అధిక నికర లాభాలు పొందటానికి ఆయిల్ ఫామ్ ఎంతగానో దోహదపడుతుందని ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెంచె దిశగా ఆయిల్ ఫెడ్ చేపడుతున్న కార్యక్రమాలను డిఇ బాలకృష్ణ వివరించారు. వారం రోజుల పాటు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం చేపట్టిన కార్యక్రమాలను చేపట్టిన విద్యార్థులను కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ జే.హేమంత్ కుమార్ అభినందించారు. గ్రామస్తులకు మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ ఎం.రాంప్రసాద్, డాక్టర్ పి.రెడ్డి ప్రియ, టి.శ్రావణ్ కుమార్, శాస్త్రవేత్త కే.కోటేశ్వరావు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## హెచ్ఐవిఎయిడ్స్‌పై కళాజాత



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్ నివారణ నియంత్రణ సంస్థ పర్యవేక్షణలో అశ్వారావుపేటలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో పల్లెసుద్దుల కళాబృందం హెచ్ఐవి ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కండోమ్ యొక్క ప్రాముఖ్యత, సుఖవ్యాధులు, తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి రాకుండా, రక్తదాన విశిష్టత, సురక్ష క్లినిక్ యొక్క సేవలు గురించి వివరించారు. తగిన సమాచారం కొరకు టోల్‌ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐసిటిసి కౌన్సిలర్ జి జోసఫ్, లింక్ వర్కర్ వి స్వప్న, కళాకారులు సిహెచ్ ప్రేమకుమారి, కంపాటి శ్రీను, నరాటి చంద్రమోహన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 18ఏళ్ళు నిండిన వారు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలి...

*కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*



ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు కామేపల్లి మండలంలో శని, ఆదివారం ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ శుక్రవారం తెలిపారు. 18సంవత్సరములు నిండిన యువతి యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోనుటకు దగ్గరలోని పోలింగ్ కేంద్రమునకు వెళ్ళి బీఎల్‌వోకి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ప్రచారం కూడా నిర్వహించినట్లు తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ర్ట్రాష స్థాయి గిరిజన క్రీడల్లో సత్తా చాటిన అంకంపాలెం ఆశ్రమ బాలికలు



*దమ్మపేట రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :*

ఉట్నూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో భద్రాచలం ఐటిడిఏ పరిదిలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన బాలికలు తమ సత్తా చాటారు. ఏకంగా రాష్ట్ర స్థాయిలో మూడు ప్రథమ స్థానాలను కైవసం చేసుకొని అంకంపాలెం పాఠశాలకు వన్నెతెచ్చారు. నూతనంగా ఈ పాఠశాలకు వచ్చిన పిఇటి నామణి అత్యంత శ్రద్ధ కనబరచి బాలికలను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేందుకు కృషి చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక మండల పరిదిలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విజయం సాధించిన ముగ్గురు బాలికలను ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్బంగా పిఇటి నాగమణి వివరాలను వెల్లడిస్తూ బాలికల విభాగం లో ( అండర్ 17 ) రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పదవతరగతి విద్యార్థిని ఆర్. గీతార్షిని ప్రథమస్థానం సాధించగా, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పదవతరగతి విద్యార్థిని పి.దేవి ప్రియ ప్రథమస్థానం లో నిలిచింది. అండర్ 14 బాలికల విభాగంలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని జి.అక్షయ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకొంది. ఈ ముగ్గురు బాలికలు అంకంపాలెం నుండి విజయం సాధించడం పల్ల ఐటిడిఏ డిడి మణెమ్మ, ఎటిడిఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాల్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## సి.ఎం.రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



*దమ్మపేట రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు వైభవంగా శుక్రవారం జరిపారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేయగా ఎంఎల్ఏ జారె ఆదినారాయణ హాజరయ్యారు. గండుగులపల్లి ఎంఎల్ఏ క్యాంపు కార్యాయలంలో జరిపారు. మల్కారంలోని కాంగ్రెస్ అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ఎంఎల్ఏ హాజరయ్యారు. రాత్రి సమయంలో స్థానిక వినాయక ఫంక్షన్ హాలులో అశ్వారావుపేట నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్‌చార్జ్ కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అన్ని కార్యక్రమాలలో నాయకులు, పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో విద్యుత్ సరఫరా నిలుపుదల

**కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:** కామేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తునందున శనివారం ఉదయం 9గంటల నుండి 11:30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. కామేపల్లి ఫీడర్, ఊట్కూరు ఫీడర్, కిష్టాపురం ఫీడర్ పరిధిలోని కామేపల్లి, ఊట్కూరు, కిష్టాపురం, హరిచంద్రపురం, శ్రీరాంనగర్, తాళ్ళగూడెం, టేకులతండా గ్రామాలోని ఇంటి, వ్యవసాయ బావులకు కరెంటు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోదారులు, రైతులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఆదాయ వనరులు లేక డీలాపడ్డ పంచాయతీలు

## విధుల నిర్వాహణలో పంచాయతీ కార్యదర్శుల పాట్లు దిన దిన గండంగా మారిన వైనం

**కారేపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త**

పల్లె ప్రగతికి పట్టుకొమ్మల్లా నిలిచే గ్రామపంచాయతీలు నేడు ఆర్థిక వనరులు సక్రమంగా లేక ఆదాయ మార్గాలు కనుమరుగై పంచాయతీల నిర్వహణ భారం కష్టతరంగా మారింది లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయి నిర్మానుష్యంగా కనబడుతున్నాయి లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఇకపోతే సింగరేణి మండలంలో లక్షలాది రూపాయలతో ఏర్పాటుచేసిన వైకుంఠధామాలు ప్రారంభం కాకుండానే అలంకారప్రాయాలుగా మిగిలాయి విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పరిస్థితి త్రిశంకు స్వర్గంలో మారింది ఒకవైపు విధులు నిర్వహించడంతోపాటు మరోవైపు పంచాయతీ పర్యవేక్షణలో తమ జీతాలు సైతం వ్యయం చేసి బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది గత కొన్ని నెలలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంచాయతీలకు జమ అయ్యే పైకం విడుదల కాకపోవడంతో పంచాయతీల రోజువారి నిర్వహణ కష్టతరంగా మారింది పంచాయతీల నిర్వహణ కార్యదర్శులకు దిన దిన గండం గా మారింది అధికారుల ఆదేశాల మేరకు రోజువారి పనులు చేయక తప్పట్లేదు చేయకపోతే నోటీసులు సంజాయిషీలు ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది ఇదే పరిస్థితి కొనసాగితే పంచాయతీలు కొనుగోలు చేసిన ట్రాక్టర్లు బ్యాంకులు జప్తు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో 41 పంచాయతీలలో ఆదాయ మార్గాలు సన్నగిల్లడంతో నేడు స్వల్ప పనులు చేయాలన్న






కార్యదర్శులకు ఇబ్బందికరంగా మారింది. గ్రామపంచాయతీలలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులే ఐదు నెలలుగా ట్రాక్టర్ డిజీల్ తో పాటు ఇతరాత్ర మరమ్మత్తుల కోసం సొంత డబ్బులను వెచ్చిస్తున్నారు. జీపీ కార్మికులకు కొద్ది నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పనిచేయడానికి కార్యదర్శులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు.. గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఐదు నెలలు గడిచిపోయింది. ప్రత్యేక అధికారులు ఉన్నా లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఐదు నెలల నుంచి, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24 నెలల నుంచి పంచాయతీలకు రావడం లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామ అభివృద్ధిలో ప్రముఖ భూమిక పోషించే పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుత పరిస్థితుల్లో కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. పంచాయతీ పాలన భారం అంతా పంచాయతీ కార్యదర్శులపైనే వడుతుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమ్మత్తు పనుల నిర్వహణ బాధ్యత సిబ్బంది జీతభత్యాల వన్నుల వసూలు ఆదాయ వ్యయం, లావాదేవీలు నెలవారి చెల్లింపులు తదితర విషయాలన్ని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరి అప్పులు చేసి జీపీ బాధ్యత నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కార్యదర్శులు వాపోయారు. పంచాయతీలలో కొనుగోలు చేసిన ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్తో పాటు పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య నిర్వహణ సగ్రిగేషన్ షెడ్లు, చెత్త డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక నిర్వహణ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఐదు నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24 నెలల నుంచి పంచాయితీలకు రావడం లేదు. దీంతో గ్రాపంచాయతీల ఖాతాలో న్నారు. నిధుల కొరత ఏర్పడింది. జీపీ కార్మికుల జీతాలు ఇవ్వలేక ట్రాక్టర్ల నెలవారీ కేంద్ర కిస్తీలు, కట్టలేక కార్యదర్శులు నానా ఇబ్బందులు వడుతున్నారు. వసూలైన యతీల పన్నులు ఇతర ఆదాయం సాధారణ ఖర్చులకే పరిపోవడం లేదు. ఏదైనా మరమ్మత్తులు అత్యవనర అవసరాలకు పంచాయతీ కార్యదర్శులు తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గాలు లేక నిధులు రాక అటు ప్రత్యేక అధికారులు పట్టించుకోక అడకత్తెరలో పోకచక్కల కార్యదర్శులు నలిగిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీల నిర్వహణకు తక్షణమే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుక

**కారేపల్లి నవంబర్ 8 ప్రభాత వార్త**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ నేతలు అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం కారేపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తలారి చంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు నేడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అద్వాన్నం కావడానికి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలక విధానాలే నని విమర్శించారు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కష్టపడే రేవంత్ రెడ్డి ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల కోసం పోరాడుతున్న నేపథ్యంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చి ప్రజా పాలన అందిస్తున్నారన్నారు. అనతి కాలంలోనే రేవంత్ రెడ్డి పాలన ఈ శతాబ్దపు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్సీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ, బోళ్ళ రామదాస్, వైరా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్ నాయక్, నాయకులు సురేందర్ మనియర్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామ్మూర్తి, భానోత్ హీరోలాల్, గుగులోతు బీముడు,



ధారావత్ బద్రునాయక్, గుగులోతు శ్రీను, దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, నర్సింగ్ శ్రీనివాసరావు, పోల గాని శ్రీను, గమిడి నరసింహారావు, ఎండి అనీఫ్, మల్లెల నాగేశ్వరరావు, డేగల ఉపేందర్, తోటకూరి రాంబాబు, ఎండి యాకూబ్ అలీ, పెద్ద బోయిన ఉమా శంకర్, తాజుద్దీన్, మద్దెబోయిన మల్లేష్, హెమ్లా, తేజావత్ బాబురావు, ముత్యాల సురేష్, బానోతు వీరన్న, గుగులోత్ పద్మ మంగయ్య నాయక్, తొగర శ్రీను, కళ్యాణ్, హర్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**వైరా, నవంబర్08,ప్రభాతవార్త:**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరుకుంటున్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, దాసరి దానియేలు, సూరంపల్లి రామారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్



అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పనితి శ్రీను, పల్లపు కొండలు, పగడాల మంజుల, పనితి సైదులు, శీలంచంద్రశేఖర్‌రెడ్డి, వన్నవరపు కొండలు, మల్లు రామకృష్ణ, పొట్టపల్లి శ్రీను, ఐవి.నాగేశ్వరరావు, దారావత్ శంకర్‌నాయక్, ఎస్డి అన్వర్, తేళ్లూరి వీరయ్య,గుగులోతు మురళి తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అయ్యప్ప మాలదారులకు గౌసుద్దీన్ చేయూత

**కారేపల్లి,నవంబర్ 08 ప్రభాతవార్త**

అందరిదీ ఒకటే కులమని కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న కారేపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యులు షేక్.గౌసుద్దీన్ ను అయ్యప్ప స్వాములు ఘనంగా సత్కరించారు. కారేపల్లిలో అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టిన మాలాదారులకు శుక్రవారం రూ.10,800 విలువైన రెండు క్వింటాల బియ్యాన్ని గౌసుద్దీన్ వితరణగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ముస్లిం అయినప్పటికీ సేవకు కులాలతో సంబంధం లేదని అన్ని కులాలకు కలిపి తన వంతు సాయం అందించిన గౌస్ దీనికు శాలువా కప్పి సత్కరించారు.ఎవరికి ఆపద వచ్చిన ఆ కుటుంబంలో సభ్యుడిగా తనవంతు బాధ్యతగా తోడుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య,కేతుమల్ల శ్రీనివాస్, సంగు సాయి,తాటికాయల శ్రీను,పాలిశ్రీనివాస్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భూమికి హద్దులు చూపించాలని వినతి

**కారేపల్లి , నవంబర్ 7 ప్రభాతవార్త**

మ్తండల పరిధిలోని ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో గల భూములకు హద్దులు చూపించాలని కోరుతూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కి చెందిన భూక్య తారాచంద్ గురువారం తహశీల్దార్ సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలోని 548/25, 548/37, 548/1అ భూములకు సంబంధించి సర్వే చేసి సరిహద్దులు చూపించాలని వినతి పత్రంలో కోరారు. గతంలో సైతం సర్వే కోసం పలుమార్లు అర్జీలు పెట్టుకున్నానని, నిబంధనల ప్రకారం పత్రాలు అందజేశానని త్వరగా వినతి పత్రంలో పేర్కొన్న విధంగా సరిహద్దులు నిర్ణయించాలని కోరుతున్నట్లు తారాచంద్ పేర్కొన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

**కారేపల్లి,నవంబర్ 08 ప్రభాతవార్త**

మ్తండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో అంగన్వాడి,ప్రైమరీ పాఠశాల,నర్సరీలతోపాటు క్రిమటేరియన్లను శుక్రవారం మండల ఎంపీఓ.రవీంద్ర ప్రసాద్ పరిశీలించారు.గేట్ కారేపల్లిలోని ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థుల బోధనపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు గ్రామపంచాయతీలలో రికార్డులను పరిశీలించి, పూర్తిస్థాయిలో నివేదికలను ఎప్పటికప్పుడు రికార్డులలో భద్రపరచాలని కార్యదర్శులకు సూచించారు.అనంతరం క్రిమటోరియంలను సందర్శించి తడి పొడి చెత్తలను వేరు పరచాలని పంచాయతీ సిబ్బందికి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బంది సమయపాలనను పాటించి మండల ప్రజలకు సహకరించాలని తెలిపారు.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

**వైరా, నవంబర్08,ప్రభాతవార్త:**

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో దేశంలోనే కనివిని ఎరుగని రీతిలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సామాజిక ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నూతి వెంకటేశ్వర్లు, కళావతి కుటుంబం నుంచి కుటుంబ సర్వే ఫారాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం రాహుల్‌గాంధి మాట మేరకు దేశంలోనే కనివిని ఎరగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వ కార్యక్రమాన్ని తీసుకొచ్చి అన్ని కులాలకు వాళ్ళ ఆర్థిక పాఠం వాళ్ళ స్థితిగతులను పరిశీలించడానికి వారి అభివృద్ధికి తోడ్పడడానికి ప్రభుత్వం తదుపరి కార్యచరణను యావత్ తెలంగాణ ప్రజలకు అన్ని విధాలా దోహదపడుతుందని ఈ సర్వేని తీసుకొచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, దాసరి దానియేలు, సూరంపల్లి రామారావు, రాంపూడి రోశయ్య, మట్టూరి వెంకటేశ్వరరావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఎమ్మార్వో, ఎంపిడివో, డిఎల్పివో, ఎంఈవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

.....................................................................




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సోషలిస్ట్ సమాజాన్ని నిర్మించటమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి




*సత్తుపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త*

భూమి, బుక్తి, దేశ విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారి ఆశయా సాధన కోసం సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ అన్నారు. శుక్రవారం గుడిపాడు లో జరిగిన అమరవీరుల వర్ధంతి సభ ల సందర్భంగా మండల నాయకులు్ధ. శ్రీను అధ్యక్షత న జరిగిన సదస్సు లో వారు పాల్గొని వారు మాట్లాడుతు పెట్టుబడి దారి దోపిడీ సమాజాన్ని ఓడించి కార్మిక, కర్షక కష్టాజీవుల స్త్రీ ల సమాన హక్కు ల కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలనివారు అన్నారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడిని , భూస్వామి పెత్తందార్ల అణిచివేత దోపిడీ నీ ఓడించాలని వారు అన్నారు. దేశంలో జరుగుతున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హత్య చేసారని నేడు కూడా పెట్టుబడి దారి భూస్వామ్య వ్యతిరేక విధానాలకు పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని వారు అన్నారు. వీటి మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారనీ కోర్టు లను పాలకులకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని వారు అన్నారు. దేశ సంపాదను ఆదానికి, అంబానికి తాకట్టు పెడుతున్నారని వారు అన్నరు.విప్లవ ఉద్యమం లో రామనర్సయ్య, చంద్రాపుల్ల రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు,రాయల సుభా చంద్రబోస్, డి. వి కృష్ణ, దొరన్న,ఎల్లన్న, చంద్రశేఖర్, లాంటి ఎంతో మంది అమరాత్వం పొందరిని వారు అన్నారు.వారి ఆశయ సాధనకోసం కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో దుర్గ, చెల్లమ్మ, రజిని, రంగమ్మ,సీత, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పుట్టిందే సిపిఐ



*వేంసూర్ నవంబర్ 8 ప్రభాతవార్త.*

ఎందరో త్యాగదనుల రక్తంతో 100 సంవత్సరాలు క్రితం ఏర్పడ్డ సిపిఐ ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో హక్కులు సాధించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏపూరి లతా దేవి అన్నారు.సిపిఐ వేంసూరు జనరల్ బాడీ సమావేశం ఎస్కే.రంజాన్ బి, రామలక్ష్మి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తారీఖున కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని రేపు డిసెంబర్ 26 కి 100 సంవత్సరాలు అవుతుందని 2026 వరకు 100 సంవత్సరాల వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు.దేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని దున్నేవాడికే భూమి కావాలని భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తికోసం సిపిఐ పోరాడిందని రానున్న కాలంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ 2025 సభ్యత్వం కామ్రేడ్ లతా దేవి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా నాయకులు పోటు కళావతి,సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,సిపిఐ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్కే.రంజాన్ బి,రామలక్ష్మి రావి నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటమ్మ, వేంసూర్ శాఖ కార్యదర్శి లాల్ మహమ్మద్,ఏఐవైఎఫ్ నాయకులు హమీద్ ,అజయ్ ఎస్కే సైదాబీ ఎస్కే.ఆయిష,ఎస్కే సలీమా ఎర్రవలి సత్యం ,వెంకటేశ్వరావు అంజమ్మ సరోజిని వెంకటేశ్వరరావు,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దునూరులో నర్సరీ ధ్వంసం



*తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో ఉన్న నర్సరీను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని పంచాయితీ కార్యదర్శి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో 28, 29 సర్వే నెంబర్లలో 2021లో పల్లె ప్రకృతి వనాన్ని గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో నిర్మించగా ఇటీవల కొందరు కల్లూరు ఆర్డిఓకు ఫిర్యాదు చేశారని, ఈ నేపథ్యంలో గురువారం రాత్రి నర్సరీ చుట్టూ ఉన్న ఫెన్సింగ్ రాళ్ళను, ఇనుప గేట్లను ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అయ్యప్పస్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాలెపు





*కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ఇటీవల అయ్యప్ప మాలధారణ వేసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం మధిర రోడ్డులో గల నాగుబండి శ్రీనివాసరావు నూతన భవనంలో అయ్యప్ప భక్తులతో ఒక్కరిగా పాలెపు సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాల్లో వారి కుటుంబ సభ్యులు నిమజ్జులయ్యారు. అందులో భాగంగా అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు స్వామి వారి తరఫున అన్నప్రసాద వేడుకలకు రూ. 20 వేలను స్వామివారికి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ స్వామి, వేణు స్వామి తదితర స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త*





సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాంగో యాడ్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్‌లు, కార్మికులతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా యూత్, ఎన్ఎస్‌యూఐ నాయకులతో కలిసి భారీ ర్యాలి నిర్వహించారు. అనంతరం రేవంత్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలానికి చెందిన సుమారు 1200 మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పోట్రు అర్జున్‌రావు, ఏనుగు సత్యంబాబు, ఆలయ కమిటీ డైరెక్టర్లు , మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుందాగా సర్వే నిర్వహించి, మండలానికి గుర్తింపు తీసుకురండి



*తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త*

సర్వేకు వెళ్ళే ఎన్యుమరేటర్లు హుందాగా సర్వే నిర్వహించి, తల్లాడ మండల ప్రతిష్ఠ పెంచేలా సర్వే చేయాలని తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి కోరారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జీతం తీసుకుని, జీవితం గడుపుతున్నామని, ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేలో ఉద్యోగులుగా తన వంతు కర్తవ్యం నిర్వహిస్తేనే తీసుకుంటున్న జీతానికి సార్ధకత లభిస్తుందన్నారు. ఈ సర్వే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సర్వేలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్ల పాత్ర కీలకం కానుందని, ప్రతి ఎన్యుమరేటర్ సర్వేకు వెళ్ళినప్పుడు వారితో ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో వివరాలు సేకరించాలి తప్ప కఠినంగా వ్యవహరించ కూడదని, ఏవైతే సమాధానం ఇస్తారో వాటినే నమూనాలో పొందుపరచాలన్నారు. సర్వేకు వెళ్ళిన సిబ్బంది సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో వివరాలు సేకరించే కార్యక్రమంపై పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని, ప్రతి ఎన్యుమరేటర్ పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. మండలంలో 18470 కుటుంబాలు ఉన్నాయని, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సర్వేకు వస్తున్న సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని వారు కోరారు. ఎన్యుమరేటర్లకు వెంకటేశ్వరరెడ్డి శిక్షణనివ్వగా కార్యక్రమంలో ఎఎస్ఓ మధు, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్లు స్టాలిన్ పాల్గొన్నారు.

## తల్లాడలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



*తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తల్లాడలో కేక్ కట్ చేశారు. స్థానిక వాలీబాల్ క్రీడా ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, ఐనాల నరసింహారావు, రావుల గోపీగౌడ్, చింటు, అడపా అనిల్, రాగం రమ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

*తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త*



తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఆరు సంవత్సరాల పాటు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి బదిలీ కాగా శుక్రవారం అనారోగ్యంతో జాలాది పార్థసారథి మృతిచెందడంతో విషాదం నెలకొంది. ప్రజలతో ఎంతో సౌమ్యుడిగా ఉండే పార్థసారథి అనారోగ్యంకు గురై మృతిచెందడాన్ని మండల ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

- మొదటి మ్యాచ్ లో పోలీస్ జట్టు విజయం
- రెండో మ్యాచ్ లో సింగరేణి జట్టు విజయం

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

కొత్తగూడె డాక్టర్ బి ఎస్ రావు ఆధ్వర్యంలో మెగా విఐపి క్రికెట్ పోటీలు ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోచ్ సన్నీ సోబర్స్ సహాయ సహకారాలతో కొత్తగూడెం ప్రకాశం మైదానంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మొదటిరోజు ప్రారంభమైన మ్యాచ్ లో పోలీస్ మరియు డాక్టర్ జట్లు తలపడగా, పోలీస్ జట్టు సునాయాసగా విజయం సాధించింది. 7 వికెట్ల నష్టానికి 224 /7పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన డాక్టర్స్ జట్టు 162 /4 పరుగులు చేసి ఓటమిపాలైంది.

# ధాన్యం, పత్తి రైతులను ఇబ్బంది పెట్టే వారి పై తగిన చర్యలు

## -మంత్రి పొంగులేటి హెచ్చరిక

*నేలకొండపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):*
ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బంది పెట్టేవారి పై తగిన చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం



పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, శంఖుస్థాపనలు పనులు ఆయన ప్రారంభించారు. నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్‌డేకేకును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కట్‌చేసి అందరికి పంచారు. ఆరెగూడెం జెడ్పీఎస్ఎస్ పాఠశాల నందు అదనపు తరగతుల నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. నేలకొండపల్లి నందు సిసిరోడ్ల నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నందు లబ్ధిదారులకు



కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసారు. అలాగే, పిఎమ్మార్ ట్రస్టు తరపున దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను ఆయన పంపిణీ చేసారు. కార్తీకమాసంను పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ నుంచి రాజేశ్వరపురం గ్రామంలో జరగనున్న ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. అలాగే, బోదులబండ గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. అంతేకాకపైనంపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల నందు అదనపు తరగతి గదుల నిర్మాణంకు ఆయన శంఖుస్థాపన చేసారు. అంతకు ముందు స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్ధినుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్ధినులతో కల్సి ఆయన భోజనం చేసారు. ప్రభుత్వం అందచేస్తున్న సౌకర్యాలను విద్యార్ధినులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తోందని ఆయన చెప్పారు. రైతాంగం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. సన్నరకం ధాన్యంకు ప్రభుత్వం రూ.500లు బోనస్ ఇస్తోందని ఆయన చెప్పారు. రైతుల పట్ల ప్రతి పక్షపార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులతో విద్యార్ధులకు అత్యుత్తమ విద్యా బోధన చేస్తున్నారని ఆయన చెప్పారు. పిఎస్సార్ ట్రస్టు ద్వారా గురుకుల పాఘశాల విద్యార్ధినుల కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నందుకు విద్యార్ధినులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డివో నర్సింహరావు, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఏపివో శివ, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎమ్మార్వైలు రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకరరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, కుక్కల హనుమంతరావు, కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజని, ధరావత్ బాలాజీ, కుక్కల ఆనందరావు, గూడవల్లి బ్రహ్మం, గుండా బ్రహ్మం, వల్లాల రాధాకృష్ణ, గోళ్ళ శ్రీనివాసరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, నల్లాని మల్లిఖార్జునరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కామేపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 55వ,జన్మదిన వేడుకలను కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొని నినాదాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేసి బాణా సంచాలు కాల్చారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణను అప్పుల తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని కుట్రలు చేసినప్పటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరిని ఏకం చేసి పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం



ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం 6గ్యారంటీ పథకాలను విజయవంతంగా కేవలం 11నెలల్లోనే అమలు చేసి తెలంగాణను ప్రగతివైపు నడిపిస్తూ ప్రతిపక్షాలకు చెమటలు పట్టిస్తున్న ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు.ఉన్నత విద్య చదివి కేవలం జడ్పీటీసీ స్థాయి నుండి క్రమశిక్షణతో రాజకీయాలలో ఉన్నత స్థాయికి ఎదిగి ముఖ్యమంత్రి కావడం చాలా గొప్ప విషయమని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి, బానోత్ నర్సింహనాయక్, చల్ల మల్లయ్య, మేకల మల్లికార్జునరావు, ఎస్‌కె రబ్బానిపాషా, అంబడిపూడి సత్యం, మేకల మహేష్‌బాబు, గుగులోత్ రవి, భూక్యా నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా సుమన్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చింతల వెంకయ్య, బద్దల రాజేష్, రాయల నాగశంకర్, గుగులోతు చింటూ, బానోత్ వీరనాగులు, దాసరి సురేష్, వల్లె వెంకట్రాములు, మామిళ్ళ చిన్న నర్సయ్య, చిరుమర్రి నాగరాజు, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం వైఫల్యం

*కామేపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):*
సీతారామ, రోళ్ళపాడు ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సీపీఎం జిల్లా నాయకులు దుగ్గికృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు విజలం నాగభూషణం,బాల కృష్ణ ఆరోపించారు.మండల కేంద్రమైన కామేపల్లిలోని గుండా బిక్షమారెడ్డి సీపీఎం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు.ఆయా ప్రాజెక్టులు కేవలం పునాదిరాళ్ళకే పరిమితమైయ్యాయన్నారు.ఏజెన్సీ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగపడే ఊటవాగు ప్రాజెక్టును కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వాపోయారు.సీతారామ ప్రాజెక్టు కాల్వ భూ నిర్వాసితులకు ఎకరానికి



రూ.25లక్షలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పోడు భూములకు పట్టాలిచ్చి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.రైతాంగ సమస్యల పరిష్కారానికై సీపీఎం పార్టీ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో మరింతగా పోరాటాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు వివరించారు.అనతి కాలంలో జరగనున్న పార్టీ జిల్లా, డివిజన్ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనంతరం చేసిన 6 గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు.లేని యెడల ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగడతామన్నారు.పార్టీని గ్రామస్థాయి నుంచి మరింతగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.ప్రజాపక్షమే సీపీఎం పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.రైతులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు దేగల రాంబాబు, వరికోల్లు లక్ష్మీనారాయణ, వినుకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# అవకతవకలకు తావివ్వొద్దు వివరాలు పక్కాగా నమోదు చేయాలి



*కూసుమంచి, నవంబర్ 8(ప్రభాతవార్త) :*
రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వేకి ప్రభుత్వం కుటుంబ సమగ్ర సర్వే చేపట్టినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు. (నవంబర్ 9) నేటినుంచి ప్రారంభం కానున్న సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు కూసుమంచి రైతువేదిక నందు శుక్రవారం ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపర్వైజర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి కుటుంబం, వార్డు, గ్రామం, సమగ్ర సర్వే చేపట్టితే, ఏ వర్గానికి ఏం కావాలో తెలుస్తుందని, ప్రభుత్వానికి ఆ దిశగా చర్యలకు అవకాశం కలుగుతుందని అన్నారు. సమగ్ర సర్వే మొక్కుబడిగా కాక, క్షుణ్ణంగా చేయాలనే తలంపుతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని తెలిపారు. 75 కాలంలతో కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, దీనివల్ల కులం, మతం అన్నదాని కంటే, సమాజంలో ప్రతి కుటుంబం/పౌరునికి ఏ అవసరాలు ఉంటాయో, ఏ ప్రాంతానికీ, ఏ ఊరికి ఏం అవసరాలు ఉన్నాయో పూర్తిగా తెలుస్తుందని, తద్వారా పరిష్కారానికి మార్గం చూడొచ్చని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ గా ఏర్పాటు చేపట్టినట్లు, మండలం మొత్తం 163 బ్లాకులుగా విభజించామన్నారు. మొత్తం ఎన్యూమరేటర్లు 148 మందికాగా 14 మంది అనివార్యకారణాల వల్ల రిజర్వు చేశామని, సూపర్వైజర్లుగా 14మంది కాగా ఇద్దరిని రిజర్వు చేశామని తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా 14మందిని కేటాయించినట్లు తెలిపారు. ఏరోజుకారోజు చేపట్టిన సర్వేని కంప్యూటర్ లో ఫీడింగ్ కు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వీరంతా ఎవరికి కేటాయించిన ఏరియాకు వారు నేటి నుంచి కుటుంబాల వారీగా సర్వేలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో పాటు తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీవో రాంచదర్ రావు, ఎంఈవో వీరస్వామి, ఎంపీఎస్వో మోనిక, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నేలకొండపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

*నేలకొండపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):*
ఈనెల 9వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి లోని నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సమస్యలను పరిష్కారం దృష్ట్యా వినియోగదారులు విద్యుత్ సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు.

# సమయానికి ప్రాధాన్యత ఇస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

*కొత్తగూడెం/సుజాతనగర్, నవంబర్ 8 - (ప్రభాతవార్త):*
విద్యార్థులు సమయానికి ప్రాధాన్యతను ఇస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ అన్నారు. వేపల గడ్డనందుగల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎన్వి రమణ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ లతో కలిసి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంజాయ్మెంట్ తో పాటుగా చదువుకు సైతం సమయాన్ని


# రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం హర్షణీయం

**-అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఐటిడిఏకు మంచి గుర్తింపు తీసుకుని రావాలి**

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*







ఉట్నూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలలో ఐటీడీఏ భద్రాచలం ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా సంతోషకరమని క్రీడల యొక్క విజయాత్ర ఇంతటితో ఆగకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని భద్రాచలం ఐటిడిఏకు మంచి గుర్తింపు తీసుకొని రావాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం రాత్రి ఐటిడిఏ సమావేశ మందిరంలో నవంబర్ 5,6,7 తేదీలలో ఉట్నూరులో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలలో అథ్లెటిక్స్ అన్ని విభాగాల ఆటలలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు అనేది సహజమని ఆడే ప్రతి ఆట గెలవడానికి ప్రయత్నించాలని అన్నారు. టీం మొత్తం కలిసికట్టుగా ఉండి పీడీలు పీఈటీలు కొచులు విద్యార్థిని విద్యార్థులకు అందించిన సహాయ సహకా రాలు, సలహాలు, సూచనల వలన ఇంతటి పెద్ద విజయం సాధించారని అన్నారు. విద్యార్థిని విద్యా ర్థులు తప్పనిసరిగా ప్రతిరోజు మీకు ఇష్టమైన క్రీడలలో పాల్గొని మీయొక్క ఆటను మెరుగుపరచుకొని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని అత్యధిక పథకాలు సాధించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ ... ఐటీడీఏ భద్రాచలం జోన్ నుండి 248 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ, 28 మంది పీడీ,పీఈటీస్ కోచులుతో కలిపి 276 మంది రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల్లో పాల్గొని 8 క్రీడాంశాలు వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్, ఆర్చరీస్, సీనియర్, జూనియర్ బాలబాలికలు పాల్గొని అన్ని క్రీడలలో విజయం సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకొని మన ఐటీడీఏ కు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మరియు పిడి, పిఈటి ,కోచులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. పిల్లలు చదువుతోపాటు ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా పాల్గొనాలని, క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజన పిల్లలు దృఢంగా మంచి మేధాశక్తి కలిగి ఉంటారని, వారికి ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా ప్రోత్సా హం అందిస్తే విజయం సాధించి మెడల్స్ సాధించి పెడతారని అన్నారు. డిసెంబర్లో జరిగే ఐఎస్ఎల్ క్రీడలకు పిల్లలకు ఇప్పటినుంచే వారికి ఇష్టమైన క్రీడల పట్ల మంచి తరిఫీదు అందించాలని, మీకు కావాల్సిన క్రీడా మెటీరియల్స్ తప్పనిసరిగా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనీ మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పథకాలు అందించి అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రామారావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, గోపాలరావు, హరికృష్ణ, మోతిలాల్, రవి, సతీష్, జానకి, హైమావతి, రామారావు, వీరన్న, సుస్మిత, భాయమ్మ, అంజయ్య, వెంకటేశ్వర్లు, మహాలక్ష్మి, కోచులు మారెప్ప, నాగరాజు, వాసు ప్రసాద్, సందీప్, మండల్ సింగ్, ప్రియాంక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

*పినపాక, ప్రభాతవార్త*



మావోయిస్టు కదలికలపై అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లను సందర్శించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముఖ్యంగా శాంతి భద్రతలకు విఘతం కలిగించే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలో గల పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమస్యల పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా సేవలు అందించి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ముందుగా పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున కేటాయించిన ప్రభుత్వ సామాగ్రిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులపరంగా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అందరికి చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించే విధంగా పలు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్సై రాజేందర్, ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, టిఎస్ఎస్పి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల పట్ల విధేయుడికి వరించిన అరుదైన గౌరవం

**-ప్రగతి చక్రం పురస్కారం అందు అందుకున్న అల్లం నాగేశ్వరరావు**

**-కళాకారుడిగాను ప్రత్యేక గుర్తింపు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ఆర్టీసీ డిపో స్టేషన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న అల్లం నాగేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. అంకితభావంతో పని చేస్తూ ఉండడంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం మంచినీరు కొరకు భద్రాచలంలో లయన్స్ క్లబ్ వారి ద్వారా ఆర్వో ప్లాంట్ వాటర్ కూలర్ ఏర్పాటు చేయించారు బస్టాండ్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. బస్టాండ్‌లో వేస్ట్ గా ఉన్న స్థలంలో తోటి కార్మికుల సాయంతో ఫెన్సింగ్ వేయించి పూల మొక్కలు నాటించారు. కరోనా సమయంలో దాతల ద్వారా ఉద్యోగులందరికీ శానిటైజర్ బాటిల్స్ మాస్కులు ఇప్పించారు. బస్టాండ్‌లోని ప్రయాణికులు ఏదైనా వస్తువులు పోగొట్టుకున్న ఎవరైనా దొంగిలించిన తన వద్దకు వచ్చి తెలియ పరిచిన వెంటనే ఓపికతో సమయస్ఫూర్తితో సిసి ఫుటేజ్ ను పరిశీలించి వారి వస్తువులు దొరికేల ప్రయత్నిస్తారు. ఈ సేవలను గుర్తించి శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన ఖమ్మం రీజియన్ స్థాయి ప్రగతి చక్రం పురస్కారాల్లో అల్లం నాగేశ్వరావుకు బెస్ట్ బస్ స్టేషన్ మేనేజర్ గా ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ గారు డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర గారు అవార్డును అందజేయడం జరిగింది. ప్రవృత్తి రీత్యా కళాకారుడు భద్రాద్రి కళాభారతి సంస్థ నిర్వాహ కుడు భద్రాచల పట్టణంలో గత 23 సంవత్సరాలుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర ఇతర రాష్ట్రాలలో పలు నాటికలను ప్రదర్శిస్తూ భద్రాచల పట్టణ ప్రజల మన్ననలను సైతం పొందుతున్నారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికుల పార్టీ సీపీఐ

**- త్యాగాలతో నిర్మితమైన సీపీఐకి ఎదురులేదు**

**- ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం**

**- ప్రజలకు సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నా**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

**- కూనంనేని సమక్షంలో 500 మంది సీపీఐలో చేరిక**

*కొత్తగూడెం, నవంబర్ 8 - ప్రభాతవార్త:*



పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో శుక్రవారం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ గ్రామాలు, బస్తీల నుంచి వివిధ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, సామాజిక సంఘాల్లో క్రియాశీలక పాత్రా పోషించిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్దే అంతిమ లక్షంగా శ్రమిస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు చల్లా శకుంతల, చల్లా భాస్కర్, మోహనరావు, ఇమ్రాన్, జమాల్, తేజా, శశి, యాకూబ్ పాషా, జమీల్, బానోత్ పద్మ, వడ్లూరి రాజారామ్, రమాదేవి, వీరన్న, సురేష్, భావ్ సింగ్, బోడ శ్రీను, జబ్బర్ సింగ్, కొత్తూరు నారాయణ, కట్ట నాగయ్య, పులిచెర్ల విశ్వనాధం, సడియం వెంకన్న నేతృత్వంలో 500 కుటుంబాలు సిపిఐలో చేరాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, జి వీరాస్వామి, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, జక్కుల రాములు, ధనలక్ష్మి, కౌన్సిలర్లు యూసఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో దోపిడి ఉన్నంత కాలం పోరాటాలు ఆగవు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సమాజంలో దోపిడి, దౌర్జన్యాలు ఉన్నంత కాలం విప్లవ పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి, పాయం చిన్న చంద్రన్న అన్నారు. శుక్రవారం చండ్ర కృష్ణ మూర్తి భవన్‌లో ఇల్లందు ప్రాంతంలో అమరులైన వీరుల సంస్మరణ సభ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు అమరుల స్థూపం వద్ద ప్రజలు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇల్లెందు ప్రాంత అమరులకు చిహ్నంగా సభా ప్రాంగణంలో స్థూపం నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపనను నాయకులు కెచ్చల రంగారెడ్డి, పాయం చిన్న చంద్రన్న, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, చండ్ర అరుణ, ముద్దా బిక్షం, జగ్గన్నలు చేశారు. అనంతరం అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం




పాటించారు. శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాల వెల్లువలో భూమి, భుక్తి, విముక్తికై ఏ ప్రభుత్వం చేయలేనటువంటి వందలాది పోడుభూములను ప్రజలకు అందించారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను పోలీసులు, భూస్వాములు, గుండాలు ఏకమై అనేక మంది విప్లవకారులను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవకారుల అసమాన త్యాగాలు చేస్తూ ప్రజలకు అవసరమైన భూమి, నిరుద్యోగ సమస్య పరిష్కరించబడాలని, దేశంలో ఆకలి మంటలు, దారిద్ర్యం పోవాలని పోరాడి విప్లవకారులు చీకట్లో మగ్గి ప్రజలకు వెలుతురు నింపారని తెలిపారు. విప్లవకారుల పోరాటాల ఫలితంగానే విద్య, వైద్యం, మంచినీటి సమస్య, రహదారులు సమస్య పరిష్కరించరకున్నామని ప్రజల అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆధిపత్య బ్రాహ్మణయ భావజాలాన్ని విస్తృత పరుస్తూ ప్రజలను , విద్యార్థులను మూఢత్వం వైపు ప్రయాణించేలా విష ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. బీజేపి, బీఆర్ఎసన కుట్రలను బట్టబయలు చేస్తూ మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల సత్యం, ఆర్ఎస్పీ బోస్, బుర్ర వెంకన్న, ఎదలపల్లి సావిత్రి, యాకూబ్ షావలి, బిచ్చ, వాంకుడోతు అజయ్, కాంపాటి పృధ్వీ, పూణెం కుమార్, ఆవుల కిరణ్; శంతయ్య, సుందర్, గుమ్మడి సందీప్, రాకేశ్, రేసు సరిత, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో చేరిన మిషన్ భగీరథ కార్మికులు

ఇల్లెందు, ప్రభాతవార్త: కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్న ఏఐటీయూసీ సంఘానికి ఆకర్షితులై ఇల్లెందు సెగ్మెంట్ మిషన్ భగిరథలో పనిచేస్తున్న 60 మంది కార్మికులు ఏఐటీయూసీలో చేరినట్లు ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ఉపప్రధాన కార్యదర్శి కె.సారయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీలో చేరిన కార్మికులను నాయకులు కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి



సుందర్‌లు సంఘం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ పోరాటానికి సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలపై ఐక్య కార్యాచరణతో పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 105 సంవత్సరాలుగా కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతుందని వారి హక్కులను, సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నందునే కార్మికులు ఏఐటీయూసీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీనివాస్, అజయ్‌రెడ్డి, చింతా అజయ్, ఎట్టి ప్రశాంత్, ఎస్డీ ఖాజా, వెంకన్న, ఎం సురేశ్, బి.సుమన్, శేఖర్, ఈర్ల శ్రీనివాస్ సంఘంలో చేరగా కార్యక్రమంలో నెల్లి కొమరయ్య, విజయ్‌కుమార్, షేక్ వలి, కొత్తపల్లి సాంబమూర్తి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనన,మరణ ధృవీకరణ లలో పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం

## కార్యాలయాల చుట్టూ సామాన్యుల పడిగాపులు

## పనివిధానం తెలియక ఇబ్బంధులకు గురి చేస్తున్న అధికారులు, పంచాయితీ గుమ్మస్తాలు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : పనివిధానం తెలిస్తే ఎంతటి పెద్ద పనినైనా సులువుగా పూర్తి చేసుకోవచ్చు. అసలకే పని విధానం తెలియలేదనుకోండి.. ఏమి చేయాలో.. ఎలా చేయాలో తెలియక గ్రామస్తులను ఇబ్బంధులకు గురి చేస్తున్న నిర్లక్ష్య పంచాయితీ కార్యదర్శులు, గుమ్మస్తాలు. జనన, మరణ ధృవీకరణ పత్రాలను అధికారికంగా ఇవ్వాల్సిన పంచాయితీ సిబ్బంధి , వాటిని అవసరమైన వినియోగదారులకు సకాలంలో అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అందుకోసం వినియోగదారుడి విలువైన సమయాన్ని కేవలం పంచాయితీ కార్యాలయాల చుట్టూనే గడుపుతూ, చివరకు తనకు కూడా మరణ ధృవీకరణ ధృవపత్రం పొందాల్సి వచ్చేలా నిర్లక్ష్యపు అధికారులు దర్జాగా వ్యవహరిస్తున్నారు. తరచుగా పంచాయితీ కార్యాలయాలకు ఇంటివన్నులు చెల్లించడానికో లేక, వీది సమస్యలు తెలపడానికో గ్రామస్తులు వస్తుంటారు. కనీసం వారిని మర్యాదగా పలకరించడానికి పంచాయితీ కార్యాలయాలలో ఏ ఒక్కరూ కనిపించరూ. అసలకే ప్రజా ప్రతినిధులు లేక దాదాపుగా ఆరునెలల కాలం గడుస్తుంది. అప్పటినుండి కార్యదర్శులు ఆడిందే ఆట, పాడిందే పాటగా పంచాయతీ వ్యవస్థ అధ్వాన్నంగా మారింది. ఎక్కడో దూర ప్రాంతాలనుండి గ్రామస్తులు జనన, మరణ ధృవీకరణ పత్రాలను పొందడానికి వచ్చిన వారికి కనీస సమాచారం తెలిపే వారే లేకుండా పోతున్నారు. ముఖ్యంగా దమ్మపేట మేజర్ గ్రామపంచాయితీలో ఈ సమస్య పలుమార్లు ఉత్పన్నమైంది.ఐనప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, వారికి వంత పాడుతూ పై స్థాయి అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఉద్యోగ విధుల పట్ల శ్రద్ధ లేకుండా పోతుందని బాధితులు కొందరు ఆవేధన చెందారు. ఇందుకు ఉదాహరణ గా ఒక బాదితుడి తల్లి మరణ ధృవీకరణ కోసం దాదాపుగా నెల రోజుల కాలం వెచ్చించాల్సి రావడం దారుణమైన విషయం గా చెప్పవచ్చు. మొదటి సారి ఇచ్చిన అర్జీ పత్రాన్ని పంచాయితీ గుమ్మస్తా తన నిర్లక్ష్యపు విధానంతో కనిపించకుండా చేశాడు. వినియోగదారుడు మాత్రం తనకు వస్తుందిలే అనుకుంటూ కాలయాపన చేస్తుండిపోయాడు. ఎంతకీ తనకు రాకపోయేసరికి మరలా కొన్ని రోజుల తర్వాత మళ్ళీ అర్జీ చేయమంటారు. సరేలే అని చేస్తే దానిలో తప్పులున్నాయని వారం రోజుల తర్వాత తిరిగి పంపిస్తారు. మళ్ళీ అర్జీ చేసుకోవాలని చెప్పగా ,కార్యదర్శి సెలవులో ఉన్నాడంటూ, లేదా ఆడిట్ జరుగుతుందంటూ, లేదా ఫామ్ నెంబర్ 2 ఇచ్చేవారు లేరని ఇలా అనేక కుంటి సాకులతో కాలయాపన చేస్తూ వినియోగదారులను ఇబ్బంధులకు గురిచేస్తుంటారు. ఇంతకీ విషయం ఏమంటే బల్లకింద చేతులు పెడితే గానీ పని జరగదనే విషయాన్ని బాదితుడికి గుర్తు వచ్చేలా చేస్తారు. అంతకీ ఆ పని జరగక పోతే సమయం దాటింది, కాబట్టి లాయర్ అఫిడవిట్ కావాలని మరికొన్ని రోజులు . ఇలా ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం చెప్పనలవి కాదంటూ బాదితులు గొల్లుమంటున్నారు. అర్జీ చేసుకున్నప్పుడు అర్జీ దారునికి రిసీవ్డ్ సంతకం చేయరు. ఎందుకంటే సక్రమంగా పనిచేయకపోతే అధికారులను నిలదీసే అవకాశం ఉంటుంది కాబట్టి. అదే విధంగా పంచాయతీ కార్యాలయంలో ప్రతిరోజు ఏదోవిధంగా వినియోగదారులు వస్తుంటారు, వారు ఏ పనినిమిత్తం వచ్చారనేది ఫిర్యాదుల పుస్తకం లేదా, అర్జీ దారుల వివరాల రికార్డులు వంటివి సక్రమంగా నిర్వహించరు. ఇంతటి నిర్లక్ష్యపు పంచాయితీ అధికారులపై జిల్లా స్థాయి అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడంలేదో , ప్రజలను ఎందుకు పట్టించుకోవడం లేదో కనీసం స్థానికంగా ఉన్న శాసనసభ్యులు కూడా ఆరా తీసే పరిస్థితి కరువయ్యిందని బాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్




గుండాల, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తి విస్మరిస్తుందని విద్యాశాఖను తనవద్దే పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి కనీసం సమీక్ష, సమావేశాలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి ఎస్కే షాహిద్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ గుండాల సమితి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసుందుకు చూస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా విద్యారంగ సమ్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. 16లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగ సమస్యలపై దృష్టిపెట్టి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకంను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఇమాన్యుయల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల పవన్, కళ్యాణ్, గద్దం వరుణ్, ఎస్కే నాసిర్, పల్లెర్ల రవివర్మ, యశ్వంత్ పాల్గొన్నారు.

# రేపు మండలంలో విద్యుత్ అంతరాయం

ముదిగొండ ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి రేపు ముదిగొండ విద్యుత్ ఉప కేంద్రం పరిధి లోని ఇండస్ట్రియల్ ఫీడర్ 3 పరిధిలోని పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అంతరాయం కలుగుతుంది. లైన్లో మరమ్మతులు,చెట్ల తొలగింపు ఉన్నందున అంతరాయం కలుగుతుంది. కావున సహకరించగలరు. అలాగే లక్ష్మీపురం ఉప కేంద్రం పరిధిలోని లక్ష్మిపురం ఇండస్ట్రియల్ పరిధిలో కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అదే విధంగా గోకినపల్లి ఉప కేంద్రం పరిధిలోని మేడేపల్లి,గోకినపల్లి గ్రామ గృహ వినియోగాలకు మరియు వ్యవసాయ వినియోగదారుల కు విజ్ఞప్తి ఉదయం 9 గంటల నుంచి 10:00 విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది కావున వినియోగదారులు సహకరించాలని ముదిగొండ విద్యుత్ అధికారి కోరారు.

# రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.

ఎర్రుపాలెం నవంబర్ 8 ప్రభాత్ వార్త: ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.. ఎర్రుపాలెం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, వివిధ శాఖల అధ్యక్షులు, గ్రామ శాఖల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన వైద్య సేవలందించాలి

## జిల్లా వైద్యాధికారిణి కళావతి భాయి

బోనకల్, ప్రభాతవార్త .నవంబర్ 8: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖమ్మం జిల్లా వైద్య శాఖ అధికారి డా.కళావతి భాయి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో ఓపి,ఐపి సేవలు, నిల్వ ఉన్న మందులను పరిశీలించి రోగులకు ఎటువంటి చికిత్స అందిస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నిల్వ ఉన్న మందుల వివరాలనురిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎమ్ఓ డా. కావ్య, నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఫార్మసిస్ట్ రాధాలత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రామిశెట్టి పుల్లయ్య ఆశయాలతో పార్టీని అభివృద్ధి పరుచుదాం,

## ఆయన స్ఫూర్తితో ముందుకు కొనసాగుదాం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,

. ప్రభాతవార్త ఎర్రుపాలెం

మధిర మాజీ సమితి అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య ఆశయాల తో పార్టీని అభివృద్ధి పరుచుకుందామని ఆయన స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఎర్రుపాలెం మండలం పరిధిలోని మీనవోలు సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి రామశెట్టి పుల్లయ్య పదవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత రామిశెట్టి పుల్లయ్య విగ్రహంతో పాటు అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో దివ్వెల వీరయ్య మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఏర్పడ్డ ఎర్రజెండాను వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ముందుకు కొనసాగుతూ పార్టీ విస్తరణ కొరకు వారి జీవితాలను త్యాగం చేశారని అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ నేటి తరానికి స్ఫూర్తిదాయకం అమరజీవి రామిశెట్టి పుల్లయ్య అని అన్నా రు. మనం ఎన్నో పుస్తకాలలో ఆదర్శవంతమైన నాయకుల గురించి చదువుకుంటామని, మన గ్రామంలోనే ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల కోసం,సమాజ మార్పు కోసం నిత్యం పనిచేసిన నాయకులు మన గ్రామంలో పుట్టి ప్రజల కోసం పనిచేసి అమరులయ్యారని వారి జీవిత ఆశయాలే నేటి యువత స్ఫూర్తి దాయకంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,మండల కమిటీ సభ్యులు రామిశెట్టి సురేష్,కొడకంటి ఉద్దం డు,మేకల పెద్దపుల్లయ్య,షేక్ మొహిద్దిన్,కుర్ర వెంకటరామయ్య, షేక్ మోలాలి,రామిశెట్టి వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ గైడ్స్ లో ప్రతిభ సాధించిన బాబుక్యాంప్ విద్యార్థులు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ గోల్డెన్ జూబ్లీ వారోత్స వాలు హరిత ఇకలాజికల్ ఇన్స్టిట్యూట్లో ఘనంగా నిర్వహించారు .జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారిముఖ్యఅతిథిగా స్కౌట్ జెండాను ఎగరవేసి శాంతి ర్యాలీ మరియు ట్రెక్కింగ్ ను ప్రారంభించారు. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో రైలా డ్రాయింగ్ అండ్ మెమరీ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు డిస్ట్రిక్ట్ సెక్రటరీ శ్రీనివాస్ , డిస్ట్రిక్ కమిషనర్లు ఆనంద్ కుమార్ , నీరజ, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ కమిషనర్ రమాదేవి , రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుజాత వివిధ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్ కెప్టెన్ రోటేరియన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాబు క్యాంప్ సాధన గైడ్ వింగ్ విద్యార్థినులు అంజన ప్రియా, తేజస్వినీ, సౌమ్యశ్రీ, ఎస్తేర్, హాసిని , భాను శ్రీ , నందిని ,ప్రశాంతి పాల్గొన్నారు వీరు మెమరీ టెస్ట్ , ట్రెక్కింగ్ అంశాల్లో ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు చక్కని క్రమశిక్షణతో మంచి అలవాట్లు ,సేవాభావం , నాయకత్వం వంటి లక్షణాలను పెంపొందించేలా విద్యార్థులందరినీ తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని పాఠశాల హెచ్ఎం శ్రీమతి నీరజ గారు తెలియజేశారు .బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సునందిని , రమాదేవి , స్టెల్లా , షేక్ దస్తగిరి , చందర్ రావు , భీమా , దేవేంద్రర్ , సరోజినీ , సీత , శైలజ , రాజేశ్వరి , సాలుకు, సత్యవాణి ,ఉషారాణి లు అభినందించారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన త్రివేణి విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 8 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు బెంగుళూరు వేదికగా ఆన్లైన్ యోగా నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో విజేతలుగా నిలిచిన 5వ తరగతి చదువుతున్న దోహన్, నరహరి, 8వ తరగతి చదువుతున్న కుందన, తన్మయ్, యశోవర్ధన్; లోహిత్, వరుణ్, తేజ్, శశిధర్లు విజేతలుగా నిలిచారు. ఈ నెల 9,10 తేదీల్లో హైదరాబాద్లో రాష్ట్రస్థాయి యోగా ఫెడరేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీతార్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు తీర్చకుండ... పుట్టిన రోజు ఉత్సవాలు ఎందుకు...??



కొత్తగూడెం టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

కాంట్రాక్టు కార్మికుల కు ఇఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలి.కాంట్రాక్టు కార్మికుల కి ఇ ఎస్ ఐ కార్డులు , ప్రతి నెలా ఏడో తేదీ లోపే జీతాలు చెల్లించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో సభలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, ఎస్సీ కెఎస్ సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడు తూ పుట్టినరోజు ఉత్సవాలు జరుపుకుంటున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్సవాలు పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేసే బదులు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కడుపులు నింపాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ,జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి యాజ మాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యల విషయంలో తక్షణమే స్పందించే స్పందించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇఎస్ఐ కార్డులు ఇస్తామని చెప్పి కాంట్రాక్టు కార్మికులను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో నిర్ణయం చేసి సింగరేణి యాజమాన్యానికి చెప్పినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ముందుగా కాంట్రాక్టర్లకు ఇ ఎస్ ఐ కార్డులు ఇవ్వాలంటే ఆరు నెలల కంట్రిబూషన్ ఇవ్వాలని నిర్ణయం చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎందుకు ఇవ్వడం లేదని అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టి సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 9న హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా ను చేపట్టడం జరిగిందనీ, కాంట్రాక్టు కార్మికులు అందరూ తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అదే రోజు సంతకాలతో కూడిన పత్రాన్ని అందజేయాలని ,కాంట్రాక్టు కార్మికుల వద్ద నుండి సంతకాల సేకరణ కార్యక్ర మం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయ కులు లిక్కి బాలరాజు, శ్యామ్, ,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సి కే ఎస్ ) నాయకులు భాస్కర్, గుగులోత్ సత్రాం, కిషన్, ప్రభాకర్, లెనిన్, రమేష్, సంజీవ్, నాగరాజు, సంపత్ ,అఫ్జల్, గిరి పాల్గొన్నారు

## స్పందించిన ఏరియా జీఎం

రుద్రంపూర్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

ఏఐటీయూసీ ఇచ్చిన వినతిపత్రం స్పందించి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గారు ఈ రోజు గౌతపూర్ లో ఉన్న కమిటీ హాల్ ను ఎస్ ఓ టు జిఎం గారు సందర్శించడం జరిగినది కమిటీ హాల్లో ఉన్న కాళీ స్థలంలో ఓపెన్ షెడ్డు భోజనాల నిమిత్తము వెయ్యడానికి అంగీకరించడం జరిగినది మరియు జై శంకర్ గ్రౌండ్ నందు ఓపెన్ జిమ్ ప్రారంభించడానికి జనరల్ మేనేజర్ గారు అంగీకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ డివైజియం గారు మరియు ఏఐటీయూసీ నాయకులు సెంట్రల్ ఆర్గనైజర్ జి వీరస్వామి కొత్తగూడెం ఏరియా బ్రాంచి కార్యదర్శి వి మల్లికార్జునరావు కే జి ఎం వైస్ ప్రెసిడెంట్ కే రాములు పాల్గొన్నారు

## అందరికి పథకాలు అందే దిశగా సమగ్ర కుటుంబ సర్వే...

బోనకల్, నవంబర్. (ప్రభాతవార్త ):

ప్రభుత్వ పథకాలు పేదలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవిలు కోరారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సర్వేలో చేపట్టాల్సిన విధివిధానాలపై మార్గదర్శకాలను సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో జ్ఞానం, నైపుణ్యంతో పాటు తమ ప్రవర్తన వైఖరి సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని సూచనలు చేశారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచవాలని వారు సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాలలో సమాచారాన్ని క్రోడీకరించాలన్నారు. తొందరపాటుతో కాకుండా అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

## ముష్టికుంట్లలో సిపిఐ సభ్యత్వ నమోదు

బోనకల్: ప్రభాతవార్త

సిపిఐ సభ్యత్వ పునర్దురణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి వంద వసంతాలు పూర్తదని, అనేక త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో గ్రామానికి చెందిన బోళ్ల లక్ష్మయ్య, చల్లి వీరస్వామి, పిల్లలమర్రి లక్ష్మీ నారయణ, ఆకెన వెంకటరాములు, దారగాని వెంకటేశ్వర్లు తదితరులు పోరాడిన ఘనమైన చరిత్ర ఉన్న గ్రామం ముష్టికుంట్ల అని కొనియాడారు. వీరితో పాటు బొడ్డుపల్లి వెంకయ్య, బొడ్డుపల్లి నాగయ్య, అప్పయ్య, జక్కా నాగభూషణం పార్టీ అభివృద్ధి కోసం అనేక త్యాగాలు చేసారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలలో మమేకమై ప్రజలకు సేవలందించాలని సూచించారు. మండలంలోని శాఖల కార్యదర్శులు పార్టీ సభ్యత్వాన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. అనంతరం ముష్టికుంట్ల గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు 15సభ్యత్వాల రుసుమును యంగల ఆనందరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు బోయినపల్లి బసవయ్య, బోళ్ల ప్రసాదరావు, కొంగర భాస్కరరావు, బి సైదేశ్వరరావు, జక్కాసుశీల, బొడ్డుపల్లి నాగరత్నం, కొంగర మధురం, వెంగళ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ.

ఎర్రుపాలెం .ప్రభాతవార్త

2025 లో జనవరి01, 2025 నాటికి 18 సం లు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ:28 నవంబర్ 2024. 09112024 10112024 న ప్రత్యేక కాంపెయిన్ కలదు. ఇట్టి తేది లలో బీఎల్వో లు పోలింగ్ బూత్ దగ్గర అందుబాటులో ఉంటారు దరఖాస్తు కొరకు సంబందిత బీఎల్వో లను సంప్రదించగలరు. ఫారం 6: కొత్త ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేయడం, అంటే మొదటిసారి ఫారం 7 :ఎలక్టోరల్ రోలర్లో ఇప్పటికే ఉన్న ఏదైనా నమోదుపై అభ్యంతరం వ్యక్తం చేయడం బి) ఎలక్టోరల్ రోల్లో ఏదైనా పేరు చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేయడం లేదా సి) మరణం కారణంగా ఎలక్టోరల్ రోల్లోని ఏదైనా పేరును తొలగించడం కోసం దరఖాస్తు చేయడం ఫారం 8: పేరు, వయస్సు లేదా మరేదైనా నిర్దిష్ట స్పెల్లింగ్లో పొరపాట్లు వంటి ఓటరు ఐడీ కార్డ్లో ఏదైనా నమోదు చేసినట్లయితే, దిద్దుబాటు లేకుండా నివాసం మార్పుడం/ఇప్పటికే ఉన్న ఎలక్టోరల్ రోల్లోని ఎంట్రీల సవరణ/భర్తీ నిశిధి యొక్క ఇష్యూ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎర్రుపాలెం తాసిల్దార్ ఉషా శారద తెలిపారు

## జన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 8 - ప్రభాతవార్త:

జన నాయకుడు సీఎం రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నాగయ్య గడ్డ తొమ్మిదవ వార్డు నందు ఘనంగా నిర్వహించారు. పి ఎస్ ఆర్ యూత్ నాయకులు బత్తిని రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పాలాభిషేకం జరిపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శెట్టిరాజు గుంజ వెంక న్న ఉప్పతల శ్రీనివాస్ ప్రసాద్ కాంట్రాక్ట్ కార్మికులు పీఎస్ఆర్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సింగరేణిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సత్తుపల్లి నవంబర్ 8 ప్రభాత్ వార్త

సత్తుపల్లి లోని సింగరేణి కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కిష్టారం ఓసి ప్రాంగణంలోని కనకదుర్గ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టారం ఓసి ఉద్యోగులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ చేసి సింగరేణి ఉద్యోగులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్ రాజకీయ ప్రస్థానం మొదలై 2006 లో జడ్పిటిసి గా , 2007 లో ఎమ్మెల్సీ గా , 2009 లో ఎమ్మెల్యే గా , 2018 లో ఎంపీ గా , 2021 కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షులుగా పార్టీ బాధ్యతలు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ అధిష్టానం నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వదవి బాధ్యతలు అప్పగించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క , రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాఘమై దాయానంద్ మరియు కోల్బెల్ట్ ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న జిల్లాలలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సింగరేణి సంస్థలు ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 ఉద్యోగాలు ఇప్పించే విధంగా యాజమాన్యం నుంచి సర్క్యులర్ ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా




సింగరేణిలో నూతనంగా 441 ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారని , మార్చి నెల నుండి ఇప్పటివరకు సుమారుగా 786 మంది కి కారుణ్య నియామక పత్రాలు అందజేశారని తెలియజేశారు. సంస్థ సీ అండ్ ఎండి ఆదేశాల మేరకు సుమారు 2000 మందిని ఎక్స్టర్నల్ , ఇంటర్నల్ , ఖాళీగా ఉన్న పోస్టులలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకుల వయసు పెంపు విషయంలో ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 35 నుండి 40 వరకు వయోపరిమితి పెంపు కు సహకరించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగులకు ఉచిత ప్రమాద బీమా 1 ఒక కోటి రూపాయల వరకు వర్తింపజేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహా సహకారాలతో సింగరేణి సంస్థ ఒప్పందం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి సంస్థలు గదా ఆర్థిక సంవత్సరం నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులకు గాను గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగుల సహాయ సహకారాలతో 70.02 ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు దసరా కానుకగా 33 ప్రాఫిట్ బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి సుమారు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు తీసుకున్నారు అని తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు దసరా కానుకగా ప్రకటించి సుమారు 30 వేల కుటుంబాల్లో ఆనంద ఉత్సాహాన్ని కలగజేశారని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం సింగరేణిలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మందమర్రి , రామగుండంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.స్థానికంగా ఉన్న సమస్యలపై మాట్లాడుతూ కిష్టారం ఓపెన్ కాస్ట్ మైన్ లో కంపెనీ మిషనరీని ప్రవేశపెట్టి , కంపెనీ మిషనరీ తో మాత్రమే బొగ్గు ఉత్పత్తి చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ లను కలిసి ఉద్యోగుల వల సమస్యలపై చర్చించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , నాగ ప్రకాష్ , పొగుల నాగేశ్వరరావు ( పిట్ సెక్రటరీ జె.వి.ఆర్ సి.హెచ్.పి ) ఎండి.అశ్వక్ , డి.శ్రీనివాస్ , పోశం శ్రీనివాస్ , కలవల శ్రీనివాస్ , ఎండి.అప్రోజ్ , కాప హేమంత్ , అవునూరు రాజేశ్వరరావు , రాంసాగర్ , బాలయోగి , నరసింహారాజు , సిహెచ్ శ్రీధర్ , గదల రాజశేఖర్ , అక్బర్ పాషా , ఎం.రాజశేఖర్ , మేడిపల్లి బాలరాజు , నజీర్ , జి.శ్రీనివాస్ , మోగిని అన్వర్ , జే.బద్రు , జితేందర్ రెడ్డి , వామనమూర్తి , చంద్రశేఖర్ , ఎదునూరి హరి , కార్తీక్ , భవాని భ్రమరాంబ , ఏం.పిచ్చయ్య , కమల్ పాషా , కొంగ కొమురయ్య , నరసింహ , స్వామి , బాజీ సాహెబ్ మరియు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది ప్రజలు మెచ్చే పాలన: మట్టా

సత్తుపల్లి నవంబరు8 ప్రభా త వార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి డాక్టర్ దయానందన ఆధ్వర్యంలో దాదాపు 1000 ఆటోలోకి పైగా కారులతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ అగ్రభాగాన ఎమ్మెల్యే దంపతులు ఆధ్వర్యంలో ఎమ్మార్ గార్డెన్ నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా జేవిఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్తుపల్లి ఏనుసూరు మండలాలకు చెందిన దాదాపు 1000 మంది ఆటో కార్మికులకు బియ్యం నిత్యవసర సరుకుల కిట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేసి ఈ



సందర్భంగా ముఖ్యమంత్రి కి నియోజకవర్గ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ల సహాయ సహకారాలతో లా సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వారన్నారు విద్యా వైద్య రంగాల్లో తో పాటు అన్ని రంగాల్లో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు చేస్తున్నామని వారన్నారు అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడలు పట్ల కూడా శ్రద్ధ వహించి రాణించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు రంగాల్లో ఎలాంటి అవసరాలు కావాలన్నా నిర్భయంగా మీరు తమని అడిగి పనులు చేయించుకోవచ్చని తాము మీకు 24 గంటలు పనులు చేయడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఈరోజు దాదాపు మూడు వేలమంది ఆటో కార్మికులకు ఒక్కొక్క కిట్టు 1200 రూపాయలు విలువ చేసే బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తో సుజలా రాణి సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ వేణు చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావుచల్లగుండ్ల నరసింహారావు కమల్ పాషా దొడ్డ శ్రీనివాస్ సుబ్బారెడ్డి కౌన్సిలర్లు గ్రాండ్ మోలాలి దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మండపాటి పద్మావతి జ్యోతి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రైతులకు అర్థమయ్యే రీతిలో ఇక నుంచి తెలుగులో అన్ని వివరాలు

**- విద్యుత్‌శాఖ కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

కొత్తగూడెం, నవంబర్ 8 - (ప్రభాతవార్త):

రైతులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్ కు సంబంధించిన మెటీరియల్స్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష) అన్ని ఇప్పటి నుండి తెలుగులో అందిస్తున్నామని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ తెలిపారు. రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగులో ఉండాలని మా దృష్టికి తీసుకురావడం తో అందుకు అనుగుణంగా ఇంగ్లీష్ లో కాకుండా ఇకనుండి తెలుగులో అందచేస్తామని అన్నారు. ఈ వివరాలు, రైతులకు వచ్చే ఎస్ఎంఎస్ లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇలా ఇవ్వడం వలన రైతులకు అందించే మెటీరియల్ లిస్ట్ పై వారికి పూర్తి స్పష్టత కలిగి ఉంటుందని అన్నారు. అలాగే ఎస్ఎంఎస్ కూడా తెలుగు లోనే పంపిస్తామని తెలిపారు. ఇక పై రైతులు గమనించాల్సిన విషయం ఏమనగా మీ పని గురించి ఎటువంటి సామాగ్రి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, ఏ పని కూడా చేయనవసరం లేదని ఎస్ఈ స్పష్టం చేసారు. పనికి కేటాయించిన ఏజెన్సీ వారు వచ్చి చేయవలసిన పనిని పూర్తి చేస్తారని పేర్కొన్నారు. రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యాచరణ చేపట్టిందని అన్నారు. విద్యుత్ అధికారులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలంబాట" అని, ఈ కార్యక్రమంలో వంగిన స్తంభాలు, లూజ్ లైన్లను సరిద్దుతున్నామని చెప్పారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని వివరిస్తున్నామన్నారు."జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" కూడా చేపట్టడం జరిగిందని ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచుతామన్నారు. ఎర్తింగ్ సరిగ్గా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . ప్రమాదబరితంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెతిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు. ఎల్లప్పుడూ వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

# నేటి నుంచి సమగ్ర సర్వే ప్రారంభం

**- అన్ని ఇళ్లకు స్టిక్కర్లు తప్పక అతికించాలి**

**- టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 - (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, సిపిఓ సంజీవరావు, డీ ఎల్పీవోలు, ఆర్డీ వోలు, మున్సి ప ల్ కమిషనర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు ఎంఈఓ లు తో జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలుపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి వివరాలను సేకరించి, స్టిక్కర్లను అందించడం రేపటి వరకు పూర్తవుతుందని, సర్వే 9వ తేదీ నుండి ప్రారంభమవుతుందని అన్నారు.ఇంకా ఎక్కడైనాకుటుంబ గుర్తింపు మిగిలి ఉన్న త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన కుటుంబ వివరాలను ఆన్లైన్ లో తప్పులు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరచాలన్నారు.సర్వే వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి అనుభవజ్ఞులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని సూచించారు. దీని ద్వారా సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయబడతాయి అన్నారు. ప్రజలను ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రజలను ప్రతి రోజూ చైతన్యపర్చాలని అన్నారు.ఈ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనాలని, ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై అధికారులకు ఎన్యుమరేటర్లు తెలియజేయాలన్నారు.

# గుండెపుడి లో కమ్మ కులస్తుల వన సమారాధ

## వనంలో సందడి చేసిన మహిళలు పిల్లలు

జూలూరుపాడు (ప్రభాతవార్త):
మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో గురువారం కార్తీక మాసం సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో కులస్తులు అందరూ మామిడి తోటలో వన వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి వనంలో సందడి చేశారు ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబ సమేతంగా అందరూ కలిసి ఉత్సాహపూరిత వాతావరణంలో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు ఈ



కార్యక్రమంలో సంఘం పెద్దలు కొమ్మినేని హరీష్ ,ఎడపల్లి చిట్టిబాబు, చిలుకూరి శ్రీను కృష్ణమూర్తి, దుద్దుకూరి సుమంత్ ,గాదె కృష్ణయ్య ,ఎల్లంకి రవి తదితరులు పాల్గొన్నారు ,జవ్వా ది వీరయ్య, కళ్యాణపు నరేష్ ,కంచర్ల

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఆళ్లపల్లి నవంబర్ 08 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో బొడ్రాయి సెంటర్లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు రామనరసయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాయం రామ నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని ఇంకా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకుంటూ ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లుగా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఆ భగవంతున్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పదేగసమ్మయ్య, వాసం శ్రీకాంత్ , బుర్ర వెంకన్న,తాళ్లపల్లి వెంకన్న, చిరంజీవి, గెరబోయిన సుబ్బారావు, భూర్ల రవి, తాళ్లపల్లి కృష్ణహరి, ముప్పారపు రాము,కేక్కర్ల సునీత, పాయం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## కారేపల్లి పత్తిని పరిశీలిస్తున్న సిసిఐ అధికారి

### ముమ్మరంగా సిసిఐ పత్తి కొనుగోలు

కారేపల్లి , నవంబర్ 8 ప్రభాతవా



కారేపల్లి నవంబర్ 8 ప్రభాత వార్త సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీప్రియ కోటక్ జిన్నింగ్ మిల్ లో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రంలో ముమ్మరంగా పత్తి కొనుగోలు జరుగుతున్నట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తి నాణ్యత ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేసినట్లు తెలిపారు. శుక్రవారం మొత్తం 45 వాహనాల రాగా 29 వాహనాల పత్తి కొనుగోలు చేశామని, మిగిలిన వాహనాల పత్తి సైతం నిబంధన ప్రకారం కొనుగోలు చేస్తామన్నారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పత్తి కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్, మున్నీర్, రవి సిసిఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సహాయం చేసి ఆదుకుందాం ..

## పూనాటి బాబురావు

కొణిజర్ల నవంబర్ 08 (ప్రభాత వార్త ):
ఆపదలో ఉన్న వారికి సహాయం చేసి ఆదుకోవడమే నిజమైన సాహాయమని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామానికి చెందిన పారిశుద్య కార్మికుడు నాగుల్ మీరా ఇటీవల గ్రామంలో వీధిలైట్లు వేస్తుండగా కరెంట్ షాక్కు గురై గాయపడిన విషయం విదితమే. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక, మండల కాంగ్రెస్ నాయకులు పూనాటి బాబురావు వారి సతీమని నరసమ్మ లు ప్రమాద బాదితుడు నాగుల్ మీరాను పరామర్శించి, ధైర్యంచెప్పి, పదివేల



రూపాయలు సాయం అందించి, ఆ వెనువెంటనే వారి కూతుర్లు మూల్పురి వేణుగోపాల్ శైలజ, తాతూరి మోనిక నవీన్ లకు ఫోన్ చేసి విషయం చెప్పగా వారు కూడా మరో పదివేల రూపాయలు ఫోన్ పే ద్వారా సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయం చేసే ఆదుకోవడమే నిజమైన సాయం అని, అందుకు ప్రతి ఒక్కరు వారి వారి సామర్థ్యం కొలది సాయం చేయడం ద్వారా, వారి కష్టంలో నుండి బయటపడేలా చేస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ సాయం చేయడం కొరకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాదిత నాగుల్ మీరా మాట్లాడుతూ కష్టంలో ఎవరున్నా సాయం చేసే ఆదుకోవడంలో ముందుండే వ్యక్తి పూనాటి బాబురావు అని కొనియాడి అట్టి వరుసలో నాకు కూడా సాయం అందించి మనోధైర్యాన్ని కల్పించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబురావు,షేక్ రఫీ,నాగారావు రాంబాబు, బాదంశెట్టి సంపత్ కుమార్, శివ తదితరులు ఉన్నారు.

## పెద్దగోపతి కి పశువైద్యుడ్ని నియమించండి

కొణిజర్ల నవంబర్ 08 (ప్రభాత వార్త ): పెద్దగోపతి పంచాయతీలో గల పశువైద్యశాలకు వెటర్నరీ వైద్యుణ్ణి కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఊటుకూరి రంజిత్, పలువురు రైతులతో తో కలిసి కలెక్టర్ ముజముల్‌ఖాన్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు . ఏడు గ్రామాలకు అనుబంధంగా పెద్దగోపతి పశువైద్యశాలను ఏర్పాటు చేశారని, గతంలో పనిచేసిన వైద్యుడు రిటైర్డ్ కావడం ద్వారా ఖాళీ ఏర్పడిందని, నాటినుండి నేటి వరకు మరో వైద్యుణ్ణి కేటాయించకపోవడవతో ఆయా గ్రామాల పశువులకు సరైన వైద్యం అందుక మృత్యువాత పడుతున్నాయన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కూసుమంచి, నవంబర్ 8(ప్రభాతవార్త) :
మంగలితండా వ్యవసాయ అవసరాల ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పాలేరు పరిధి ఏఈ బీ తావుర్యా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగలితండా సబ్ స్టేషన్ పరిధిలోని 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో చెట్లు నరికివేత కారణంగా మంగలితండా, బికారితండా, మండ్రాజుగూడెం, భగత్ వీడుతండా, సోమ్లాతండా, మద్దివారిగూడెం ఏరియాలలో ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కుక్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి

జూలూరుపాడు (ప్రభాతవార్త):
స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మహిళ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నదని స్థానిక మహిళలు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ ఒక ప్రకటనలో తెలిపారు తాత్కాలిక పద్ధతిలో నియామకం చేస్తున్న ఈ పోస్టు కు అన్ని కులాల మహిళలు అర్హులని దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు పదో తరగతి ఉత్తరులై ఉండాలన్నారు దరఖాస్తు వెంట ఆధార్ కార్డు బయోడేటా ఫామ్ జత చేసి ఈ నెల 13వ తేదీ వరకు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు డెమో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు

## కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్ ,



.జూలూరుపాడు (ప్రభాతవార్త
:మండల పరిధిలో నీ పాపకొల్లు గ్రామం లో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేసి , స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని.. శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాంశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్దన్, తాళ్లూరి అచ్చయ్య రాయి విష్ణుమూర్తి ,బాదావత్ బాబు ,సునావత్ బానోత్ ,,హరి, రాందాస్, పోతిని బాబు, బాదావత్ సామ్యు, నిమ్మటూరు గోపయ్య, నిమ్మటూరు లాలయ్య, కేవలోత్ శీను, పురేటి నాగేశ్వరరావు ,యూత్ కాంగ్రెస్ పాపకొల్లు రాంశెట్టి నరేంద్ర కుమార్, రావుల్ల నరేష్ చారి, గుమ్మడి హరి ,పూరేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు

న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోండి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి జూలూరుపాడు (ప్రభాతవార్త): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని సెక్రెటరీ జి.భానుమతి సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం జూలూరుపాడులో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమం లో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో పేద, బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. బాల కార్మిక చట్టం ప్రకారం 14 సంవత్సరాలలోపు చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. విద్యార్థులు చెడు మార్గాలను వీడనాడి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు క్రమశిక్షణ మరియు ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి హాస్టల్ ను తనిఖీ నిర్వహించారు. కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం మరియు నాణ్యమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, న్యాయవాది తెల్లబోయిన రమేష్, ప్రిన్సిపల్ పద్మజ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.